PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

బుధవారం 12-11-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 67 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

# ఢిల్లీలో భారీ పేలుడు

- ఐదు కార్లు ధ్వంసం.. ఒకరు మృతి
- భారీగా ఉగ్రవాదుల డంప్ స్వాధీనం
- 12 సూట్ కేసులు, పేలుడు పదార్థం ఉన్న బకెట్, 20 టైమర్లు స్వాధీనం
- పుల్వామాకు చెందిన డాక్టర్ ముజమ్మల్‌తో సహా మరికొందరి అరెస్ట్



ఢిల్లీలోని చారిత్రక ఎర్రకోట (లాల్ ఖిలా) సమీపంలో సోమవారం సాయంత్రం కలకలం రేగింది. ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద ఉన్న గేట్ నంబర్ 1 సమీపంలో పార్క్ చేసిన ఒక కారులో అకస్మాత్తుగా పేలుడు సంభవించింది. ఈ పేలుడులో ఒకరు మృతి చెందగా, పలువురు గాయపడ్డట్లు తెలుస్తోంది. ఈ పేలుడు ధాటికి ఆ కారు పూర్తిగా దగ్ధమైంది. అంతేకాకుండా, మంటలు వేగంగా వ్యాపించడంతో సమీపంలో పార్క్ చేసి ఉన్న మరో మూడు నుంచి నాలుగు వాహనాలకు కూడా మంటలు అంటుకుని దెబ్బతిన్నట్లు ఢిల్లీ అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు.

# ఆగిన 'అందెలు'

- ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ (64) హఠాన్మరణం
- హైదరాబాద్‌లోని నివాసంలో తీవ్ర అస్వస్థత
- గాంధీ ఆసుపత్రిలో చికిత్సకు ముందే కన్నుమూత
- అందెశ్రీ మృతిపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి
- ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరపాలని ఆదేశం



తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ జననీ జయ కేతనం రచించిన ప్రముఖ కవి అందెశ్రీ ఇక లేరు. మూడు రోజుల క్రితం అరోగ్యానికి గురైన అందెశ్రీని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారు జామున అస్తమించారు.

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు

- సెన్సెక్స్ 319.07 పాయింట్ల నిఫ్టీ 82.05 పాయింట్లు
- 88.71గా డాలరుతో రూపాయి మారకం విలువ



## నా ప్రసంగం తారుమారు చేశారు : ట్రంప్

- ప్రసంగాన్ని తారుమారు చేయడం ప్రజాస్వామ్యంపై దాడి
- ట్రంప్ ప్రసంగాన్ని తారుమారు చేసినట్లు ఆరోణలు రావడంతో రాజీనామా చేసిన బీబీసీ అధికారులు



## భారీ పేలుడుతో ఉలిక్కిపడిన దేశ రాజధాని హైదరాబాద్‌లో హైఅలర్ట్

- అనుమానిత వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలన్న పోలీసులు
- అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచన



## కాంగ్రెస్ మద్యం, డబ్బులు విచ్చలవిడిగా పంపిణీ చేస్తోంది: హరీశ్‌రావు

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ మద్యం, డబ్బును విచ్చలవిడిగా పంపిణీ చేస్తోందని.. లక్షకు పైగా చీరలు, మిక్సీలను ఓటర్లకు ఎరగా వేస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ఈ మేరకు భారత రాష్ట్ర సమితి నేతలతో కలిసి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. అన్ని వీడియో, ఫొటోల ఆధారాలను ఎన్నికల సంఘానికి అందజేసినట్లు తెలిపారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఈసీని కోరినట్లు చెప్పారు. సీ విజిల్ యాప్‌లోనూ ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఫిర్యాదు చేసినా కొందరు పోలీసులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.

## ప్రముఖ కవి అందెశ్రీ ఆకస్మిక మృతిపట్ల సీఎం దిగ్భ్రాంతి

- తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలిందని వ్యాఖ్య
- జాతిని జాగృతం చేసిన ఆయన కృషి చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్న సీఎం
- అందెశ్రీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి
- ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థన
- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరపాలని అధికారులకు ఆదేశం

ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర సాధనలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందని గుర్తు చేశారు. అందె శ్రీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర గీతం కొత్త స్వరాలతో రూపకల్పన చేసుకున్నామని, అందెశ్రీతో కలిసి పంచుకున్న ఆలోచనలు, ఆయనతో తనకున్న అనుబంధాన్ని సీఎం ఈ సందర్భంగా స్మరించుకున్నారు.



# ఉప ఎన్నిక పోలింగ్

- ప్రతిష్ఠాత్మకంగా జూబ్లీహిల్స్ ఎన్నికలు..
- ఈసారైన ఓటింగ్ శాతం పెరిగేనా?
- ఏ పార్టీకి ఓటరు పట్టం కడుతాడనే ఉత్కంఠ
- నవంబర్ 14న తేలనున్న అభ్యర్థుల భవితవ్యం
- అన్నిపార్టీల నేతలు పైరవీలు, తాయితాలతో రాత్రంతా బిజీ బిజీ



రాష్ట్రంలో పలు సందర్భాల్లో ఉప ఎన్నికలు వచ్చాయి. గెలిచేవారు గెలిచారు, ఓడేవారు ఓడారు. అయితే ప్రస్తుతం ఉప ఎన్నిక జరగనున్న జూబ్లీహిల్స్ వీటన్నింటికీ భిన్నం. ఈ ఉప ఎన్నికలో గెలుపు కోసం ప్రధాన రాజకీయ పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ హోరాహోరీగా ప్రచారం నిర్వహించాయి. ఈ ఎన్నికల్లో ఏ పార్టీకి జూబ్లీహిల్స్ ఓటరు పట్టం కడుతాడనేది నవంబర్ 14వ తేదీన వెల్లడికానుంది.జూబ్లీహిల్స్ బైపోల్ రాష్ట్ర రాజకీయాలనే మార్చేస్తుందన్నట్లుంది పార్టీల పంతం చూస్తుంటే. సిట్టింగ్ సీటుని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది బీఆర్ఎస్. రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ పార్టీ కి ఈ ఉప ఎన్నిక ఓ విధంగా రెఫరెండమే. ఇక అర్బన్‌లో బలపడుతున్న బీజేపీకి జూబ్లీహిల్స్‌లో గెలిస్తే అది బోనస్సే.

# 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా బ్యాన్

## ఆస్ట్రేలియా ప్రభుత్వం సంచలన నిర్ణయం

- 'ఆన్‌లైన్ సేఫ్టీ ఎమెండ్‌మెంట్ బిల్ -2024'కు ఆమోదం
- డిసెంబర్ 10వ తేదీ నుంచి అమలు




పిల్లల రక్షణే ధ్యేయంగా ఆస్ట్రేలియా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. 16 ఏళ్ల లోపు వారు సోషల్ మీడియా వాడడంపై నిషేధం విధించింది. దీనిపై గతేడాది డిసెంబర్‌లోనే నిర్ణయం తీసుకోగా ఈ మేరకు తాజాగా ఆ దేశ ప్రధానమంత్రి ఆంథోనీ ఆల్బనీస్ నేతృత్వంలోని ప్రభుత్వం 'ఆన్‌లైన్ సేఫ్టీ ఎమెండ్‌మెంట్ బిల్–2024'ను ఆమోదించింది. ఈ చట్టం ప్రకారం, టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా ఖాతాలు పిల్లలకు కల్పించ కూడదు. 2025 డిసెంబర్ 10 నుంచి నిబంధనలు అధికారికంగా అమల్లోకి రానున్నాయి. ఈ సందర్భంగా ఆస్ట్రేలియా ప్రధాని మాట్లాడుతూ.. సోషల్ మీడియా పిల్లల మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. ఈ నియమాలను ఉల్లంఘించే కంపెనీలకు భారీగా జరిమానాలు విధించనున్నట్లు హెచ్చరించారు. కాగా ఆన్‌లైన్ వేదికల నియంత్రణలో ఇది ప్రపంచంలోనే తొలి పెద్ద అడుగుగా భావిస్తున్నారు. అయితే వయసు నిర్ధారణ విధానం, అమలులో సాంకేతిక సవాళ్లపై నిపుణులు పలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఆ దేశ ప్రజల్లో 64 శాతం మంది ఈ నిర్ణయానికి మద్దతు తెలిపారు.

# అందెశ్రీ ఆలోచనలు.. తెలంగాణ ఆత్మ

- ఆయన మరణం మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటు
- ఎక్స్ వేదికగా తెలుగులో ప్రధాని మోడీ సంతాపం

తెలంగాణ మట్టి కవి, ప్రముఖ రచయిత అందెశ్రీ(64) హఠాన్మరణం పట్ల ప్రధాని మోదీ సంతాపం తెలిపారు. ఈ మేరకు తెలుగులో ట్వీట్ పెట్టారు. 'అందెశ్రీ మరణం మన సాంస్కృతిక, మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటు. ఆయన ఆలోచనలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తాయి. ఒక గొప్ప కవి, మేధావి అయిన ఆయన, ప్రజల పోరాటాలకు, ఆకాంక్షలకు, అకుంఠిత స్ఫూర్తికి గొంతుకగా నిలిచారు. ఆయన పదాలకు హృదయాలను కదిలించే శక్తి, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను ఏకం చేసే శక్తి, ప్రజల సామూహిక హృదయ స్పందనకి రూపం ఇచ్చే శక్తి ఉన్నాయి. ఆయన సామాజిక స్పృహను, సాహితీ సౌందర్యంతో మిళితం చేసిన విధానం అద్వితీయం. వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. ఓం శాంతి' అని మోదీ ట్వీట్‌లో పేర్కొన్నారు.





## మావోయిస్టులు లొంగిపోవాలి

- వారికి అన్ని విధాలా సహకరిస్తాం
- ములుగు జిల్లా ఎస్పీ శబరీష్

**దిశ, ములుగు జిల్లా ప్రతినిధి :**

కాలం చెల్లిన సిద్ధాంతాలను పట్టుకుని అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు ఇప్పటికైనా లొంగిపోవాలని ఎస్పీ శబరీష్ సూచించారు. మావోయిస్టు సభ్యురాలు మడవి సోమి అలియాస్ మడవి పొజ్జా ఎస్పీ ఎదుట ఈరోజు లొంగిపోగా తక్షణ అవార్డుగా రూ.25వేల చెక్కు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 'పోరు కన్నా ఊరు మిన్న.. మన ఊరికి తిరిగి రండి' అనే నినాదంతో జిల్లా పోలీసులు ఇచ్చిన పిలుపు మేరకు ఇప్పటివరకు 85 మంది పలు క్యాడర్లకు చెందిన మావోయిస్టులు లొంగి పోయారని వివరించారు. లొంగిపోయిన మావోయిస్టులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని, వారికి వెంటనే నగదు అవార్డు అందించడంతో పాటు పునరావాస సహాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు. అజ్ఞాతంలో ఉన్న నక్సల్స్ లొంగిపోయేలా కుటుంబ సభ్యులు చొరవ చూపాలని కోరారు.

# దేశ రాజధానిని కుదిపేసిన భారీపేలుడు



ఢిల్లీ పోలీసు కమిషనర్ సతీష్ గోల్చా తెలిపారు. ప్రత్యేక దర్యాప్తు బృందంతో పాటు ఎన్ఐఏ, ఎన్ఎస్‌జీ, నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ, ఎఫ్ఎస్ఎల్ సిబ్బంది ఘటనా స్థలంలో ఆధారాలను సేకరించారు. ఈ పేలుడు తర్వాత దేశంలోని అన్ని ప్రధాన నగరాలు, పాకిస్థాన్, బంగ్లాదేశ్ సరిహద్దు ప్రాంతాల వరకు హైఅలర్ట్ ప్రకటించారు. భద్రతా దళాలు నిఘాను పెంచాయి. ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, రైల్వే స్టేషన్లు, మెట్రో కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు మరింత బలపరచబడ్డాయి. ఢిల్లీ, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దుల్లో పోలీసు తనిఖీలు కఠినతరం చేశారు. బీహార్‌లో మంగళవారం జరగనున్న రెండో దశ ఎన్నికల దృష్ట్యా కూడా అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. ఈ పేలుడు ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ వెంటనే హోంమంత్రి అమిత్ షాను సంప్రదించి వివరాలు అడిగారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ మోదీ సంతాపం తెలిపారు. అమిత్ షా స్వయంగా ఎల్ఎన్‌జేపీ దవాఖానకు వెళ్లి గాయపడిన వారిని పరామర్శించారు. సంఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర విచారణ జరపాలని ఆదేశించారు.

**మృతుల సంఖ్యపై గందరగోళం**

పేలుడు జరిగిన ప్రదేశం చుట్టూ భయానక దృశ్యాలు నెలకొన్నాయి. మృతదేహాలు విరిగిపడి రక్తం ఎర్రగా పారింది. మంటల్లో కాలిపోతున్న అవశేషాలు, చెల్లాచెదురైన అవయవాలు ఆ ప్రాంతాన్ని భీతావహంగా మార్చాయి. పోలీసులు 9 మంది మరణించారని చెబుతున్నా, ప్రత్యక్ష సాక్షులు మాత్రం 40%-%50 మంది వరకు ప్రాణాలు కోల్పోయి ఉండవచ్చని అంటున్నారు. పేలుడు శబ్దం వినగానే ప్రజలు పరుగులు తీశారని, భయంతో ఎవరికీ ఏం జరిగిందో అర్థం కాలేదని ఒక సాక్షి తెలిపాడు. కారు నడుస్తుండగానే పేలుడు జరిగిందని ఓ ఆటో డ్రైవర్ వివరించాడు. సోమవారం ఢిల్లీలోని పర్యాటక ప్రదేశాలు, మార్కెట్లు మూసివుండటం వల్ల పెద్ద ప్రాణనష్టం తప్పిందని స్థానికులు తెలిపారు.

**ఆత్మాహుతి దాడి కోణం**

పేలుడు సమయంలో కారులో ముగ్గురు ఉన్నారని అధికారులు గుర్తించారు. ఇది ఆత్మాహుతి ఉగ్రదాడి అయి ఉండవచ్చని విచారణ సాగుతోంది. ఘటనాస్థలంలో బుల్లెట్ కనుగొనబడింది. కారుకు సంబంధించిన రిజిస్ట్రేషన్ నంబర్, సీసీటీవీ ఫుటేజీని పోలీసులు పరిశీలిస్తున్నారు. పేలుడు తీవ్రతతో పక్కనున్న ఆరు కార్లు, రెండు ఈ%-%రిక్షాలు, ఒక ఆటోరిక్షా పూర్తిగా కాలిపోయాయి. మొత్తంగా 22 వాహనాలు నాశనమయ్యాయి. సమీపంలోని షాపులు నేలమట్టమయ్యాయి. స్ట్రీట్‌లైట్లు కూడా పగిలిపోయాయి. పేలుడు సమాచారం అందిన 10 నిమిషాల్లోనే ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్, స్పెషల్ బ్రాంచ్ అధికారులు చేరుకున్నారని అమిత్ షా వివరించారు. అయితే స్థానికులు మాత్రం దాదాపు గంట తర్వాతే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారని చెబుతున్నారు. సహాయక చర్యలు ఆలస్యమవ్వడంతో కొందరి గాయాల తీవ్రత పెరిగిందని వారు తెలిపారు.

**హైసెక్యూరిటీ జోన్‌లో ఘోర ఘటన**

ఇది దేశ హృదయం - ఢిల్లీ. రాష్ట్రపతి, ప్రధాని వంటి ప్రముఖులు నివసించే హైసెక్యూరిటీ ప్రాంతం. అటువంటి సున్నితమైన ప్రాంతంలోనే సోమవారం సాయంత్రం ఓ కారు పేలిపోవడం దేశాన్ని కుదిపేసింది. ఏమి జరుగుతుందో అర్థం కాకముందే పక్కన ఉన్న ప్రజలు గాలిలో ఎగిరిపోయారు. మృతదేహాలు చెదిరాయి, వాహనాలు బూడిదయ్యాయి, దుకాణాలు దెబ్బతిన్నాయి. క్షణాల్లోనే ఆ ప్రదేశం రక్తసిక్తమై భయానక దృశ్యంగా మారింది. ఉగ్రదాడిగా భావిస్తున్న ఈ ఘటనలో 9 మంది మృతి చెందగా, 20 మందికి గాయాలయ్యాయి. హర్యానాలో 2900 కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్న కొన్ని గంటల్లోనే ఢిల్లీలో ఈ దాడి జరగడం చర్చనీయాంశమైంది.

**కారుకు పుల్వామా సంబంధం**

పేలుడు జరిగిన కారు హర్యానాకు చెందిన నదీమ్ ఖాన్ పేరుతో రిజిస్టర్ అయినట్టు పోలీసులు తెలిపారు. అతడు మహ్మద్ సల్మాన్ నుంచి కారు కొనుగోలు చేసినట్టు సమాచారం. గురుగ్రామ్‌లో సల్మాన్‌ను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. విచారణలో అతడు ఈ కారును పుల్వామాకు చెందిన తారీఖ్ అనే వ్యక్తికి విక్రయించినట్టు వెల్లడయింది.

# ఇందిరమ్మ ఇండ్లపై ఎంపీడీవోలు రోజు సమీక్ష చేయాలి

- ఎంపీడీఓలు పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడాలి
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష



**మేకర్తి దినపత్రిక నవంబర్ 11 సిరిసిల్ల ప్రతినిధి**

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై ఎంపీడీవోలు ప్రతి రోజు సమీక్ష చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై జిల్లాలోని జడ్పీ సీఈవో, ఆర్డీవోలు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు ఇతర శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, పీడీ హౌసింగ్ తో కలిసి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.సొంత ఇంటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని, దీనిలో భాగంగా లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ. 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నదని తెలిపారు. ఇండ్లు కట్టుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న మహిళా సంఘాల సభ్యులకు డీఆర్డీఓ, మెప్మా నుంచి ఆర్థిక సహాయం అందించాలని సూచించారు. ఇసుక ఇబ్బందులు ఉంటే తహసీల్దార్లతో ఆయా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు మాట్లాడాలని ఆదేశించారు. తమ పరిధిలోని రీచ్ ల నుంచి ఇసుక తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఎంపీడీవో తమ పరిధిలోని పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై రోజు టెలీ కాన్ఫరెన్స్ చేయాలని సూచించారు. పీడీ హౌసింగ్, మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈలు తమ మండలాల్లో ఇండ్ల నిర్మాణాల పురోగతి పరిశీలించాలని ఆదేశించారు. హౌసింగ్, ఇతర అధికారులు తమ పరిధిలో ఇండ్ల ఫోటోలు తీసి ఆన్లైన్లో అప్ లోడ్ చేయాలని, పూర్తి అయిన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించేం దుకు సిద్ధం చేయాలని సూచించారు. త్వరితగతిన తమ సొంత ఇంటి కలను పూర్తి చేసుకునేలా అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీల సభ్యులు ప్రోత్సహించాలని సూచించారు.

## ముఖ్యమంత్రి మార్పు.. సిద్ధరామయ్యకు అపాయింట్‌మెంట్ ఇవ్వని కాంగ్రెస్ అధిష్ఠానం!

**కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై జోరుగా ప్రచారం**

**కాంగ్రెస్ పెద్దలతో సమావేశమయ్యేందుకు సమయం కోరిన సిద్ధరామయ్య**

**ఆ సమావేశం అవసరం లేదన్న కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం**



ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాల నేపథ్యంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని సమాచారం. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఉంటుందనే ప్రచారం కొంతకాలంగా జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీ.కె. శివకుమార్ బెంగళూరు, ఢిల్లీల మధ్య పర్యటిస్తున్నారు. నవంబర్ చివరి నాటికి రాష్ట్ర రాజకీయాల్లో మార్పులు చోటుచేసుకుంటాయనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సిద్ధరామయ్య మరోసారి ఢిల్లీకి వెళ్లనున్నారు. ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ పెద్దలతో సమావేశమయ్యేందుకు ఆయన సమయం కోరగా, ఆ సమావేశం అవసరం లేదని కాంగ్రెస్ అధిష్ఠానం ఆయనకు స్పష్టం చేసిందని తెలుస్తోంది. కేంద్ర నాయకత్వం సమయం ఇవ్వడానికి నిరాకరించినప్పటికీ, సిద్ధరామయ్య తన ప్రభుత్వంపై విశ్వాసం వ్యక్తం చేశారు. మరో రెండున్నరేళ్లు తమ పార్టీయే అధికారంలో ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్‌కే ప్రజలు ఓటు



## రేవంత్ రెడ్డి ఎన్ని డ్రామాలు ఆడినా.. ఓటర్లు ఎవరికి ఓటేయాలో ముందే నిర్ణయించుకున్నారు: హరీశ్

ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, అన్ని వీడియో, ఫొటోల ఆధారాలను ఎన్నికల సంఘానికి అందజేసినట్లు తెలిపారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఈసీని కోరినట్లు చెప్పారు. సీ-విజిల్ యాప్‌లోనూ ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఫిర్యాదు చేసినప్పటికీ కొందరు పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఓటర్లు అధికార పార్టీకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హరీశ్ రావు అన్నారు. అధికార దుర్వినియోగంపై ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో కేంద్ర బలగాలను మోహరించాలని కోరుతూ ఆయా బూత్‌ల వివరాలను సమర్పించినట్లు వెల్లడించారు. ముఖ్యంగా మహిళా పోలీసు అధికారులు, ఆశా, అంగన్వాడీ వర్కర్లను ఆయా చోట్ల నియమించాలని కోరామని అన్నారు. మహిళా ఓటర్ల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. నకిలీ ఓటరు కార్డులు తయారు చేశారని, ఇందుకు సంబంధించిన వీడియోలను ఎన్నికల అధికారికి ఇచ్చినట్లు తెలిపారు. అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని ఎన్నికల సంఘం నుంచి హామీ వచ్చినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటమి భయంతో రేవంత్ రెడ్డి కాళ్లరిగేలా తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు.




హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉపఎన్నికతో రాష్ట్ర రాజకీయాలు ఉత్కంఠభరిత దశలోకి ప్రవేశించాయి. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. మొత్తం 407 పోలింగ్ బూత్‌లలో 4 లక్షల మందికిపైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించనున్నారు. ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. పోలింగ్ ప్రక్రియపై వెబ్‌కాస్టింగ్, డ్రోన్‌ల సాయంతో కచ్చితమైన పర్యవేక్షణ ఉంటుంది. ఈ నెల 14న ఓట్ల లెక్కింపు జరగనుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఖాళీ అయిన స్థానానికి జరుగుతున్న ఈ ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ త్రిపాక్ష పోటీ సాగిస్తోంది. ప్రచారం ముగిసిన వెంటనే రాజకీయ పక్షాలు ఓటర్ల మద్దతు కోసం రహస్య చర్యలు ప్రారంభించాయి. నగదు పంపిణీతో పాటు వివిధ రకాల ప్రలోభాల ప్రయత్నాలు సాగాయి. ఆదివారం, సోమవారం రోజుల్లో ఒక్కో ఓటుకు వెయ్యి నుంచి రూ.2,500 మధ్య నగదు ఇచ్చినట్లు సమాచారం. కొన్ని ప్రాంతాల్లో, ముఖ్యంగా బోరబండ, రహమత్‌నగర్ ప్రాంతాల్లో మహిళా ఓటర్లకు చీరలు, తాయిలాలు కూడా పంపిణీ చేసినట్లు తెలుస్తోంది. మహిళా ఓటర్ల ఆకర్షణకై ఒక ప్రధాన పార్టీ ప్రత్యేక వ్యూహం అమలు చేసినట్లు సమాచారం. స్వయం సహాయక సంఘాల మహిళలకు అదనపు ప్రోత్సాహకాలు అందజేసినట్లు ప్రచారం ఉంది. గ్రూపు సభ్యులకు రూ.2,500, లీడర్లకు రూ.5,000 చొప్పున నగదు ఇచ్చినట్లు సమాచారం. మరో పార్టీ రూ.1,000 చొప్పున పంపిణీ పూర్తి చేసినట్లు చెబుతున్నారు. పోలింగ్ దినాన పూర్తి అప్రమత్తంగా ఉండాలని ప్రధాన పార్టీలన్నీ తమ నాయకులు, కార్యకర్తలకు ఆదేశాలు జారీ చేశాయి. ప్రతి బూత్ ఏజెంట్, అభ్యర్థి, పర్యవేక్షకుడు బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్ చేరేంతవరకు బాధ్యతగా వ్యవహరించాలని సూచనలు ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం మంత్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రచార పరిస్థితులు, పోలింగ్ రోజుని పర్యవేక్షణపై చర్చించారు. మంగళవారం జరిగే ఓటింగ్ తీరును నిరంతరంగా గమనించాలని ఆదేశించారు. ఇక బీఆర్ఎస్, బీజేపీ కూడా పోలింగ్ పర్యవేక్షణ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాయి. ఈ బృందాలు ప్రతి బూత్ నుంచి సమాచారం సేకరించి ప్రధాన నియంత్రణ కేంద్రానికి చేరవేయనున్నాయి.

## తెలంగాణ, రాజస్థాన్ రాష్ట్రాలలో ఘోర రోడ్డు ప్రమాదాలు... నివేదిక కోరిన సుప్రీంకోర్టు

జాతీయ రహదారులపై వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ప్రమాద ఘటనలపై నివేదిక సమర్పించాలని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ)ను, తెలంగాణ, రాజస్థాన్ ప్రభుత్వాలను ఆదేశించింది. గత వారం ఉభయ తెలుగు రాష్ట్రాలలో రెండు భారీ బస్సు ప్రమాదాలు జరిగి 40 మంది మృతి చెందిన విషయం విదితమే. వరుస రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో సుప్రీంకోర్టు సుమోటో విచారణ చేపట్టింది. రాజస్థాన్‌లోని ఫలోడీ వద్ద జరిగిన ప్రమాదంపై జస్టిస్ జే.కె. మహేశ్వరి, విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఫలోడీతో పాటు తెలంగాణ-బీజాపూర్ జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదాలపై రెండు వారాల్లోగా నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించింది. రోడ్డు నిర్వహణ సరిగా లేకపోవడమే ప్రమాదాలకు ప్రధాన కారణమని సుప్రీంకోర్టు పేర్కొంది. జాతీయ రహదారుల మీద అనుమతి లేని దాబాలు కూడా ప్రమాదానికి కారణమని తెలిపింది. రహదారులపై అనుమతి లేకుండా ఎన్ని దాబాలు ఉన్నాయో సర్వే చేయాలని, రహదారుల పరిస్థితి ఎలా ఉందో నివేదిక ఇవ్వాలని తెలిపింది. రహదారులు సరిగ్గా లేకపోవడమే ప్రమాదాలకు ప్రధాన కారణమని మీడియాలో వచ్చిన కథనాలు స్పష్టం చేస్తున్నాయని, తక్షణ చర్యలు అవసరమని సుప్రీంకోర్టు పేర్కొంది. నిర్వహణ సమయంలో కాంట్రాక్టర్లు తగిన ప్రమాణాలు పాటించారో లేదో వెల్లడించాలని ధర్మాసనం ఆదేశించింది. ట్రక్కులను రహదారి మీద ఆపేసి దాబాలకు వెళుతున్నారని, ఆగిన వాహనాలను ఇతర వాహనాలు ఢీకొనడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ధర్మాసనం పేర్కొంది. దీనిని నిరోధించడం అవసరమని సూచించింది. టోల్ ఛార్జీలు వసూలు చేస్తున్నప్పటికీ రహదారులు మాత్రం సరిగా ఉండటం లేదని పేర్కొంది.

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్‌దే!: సీఎం రేవంత్

దాదాపు ఖాయం అని తెలిపారు. అయినా చివరి దశ వరకు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. "ఓటింగ్ రోజున నిర్లక్ష్యం చేయొద్దు. ప్రతి డివిజన్‌లో నేతలు, కార్యకర్తలు తాము ఇన్‌చార్జిగా ఉన్న ప్రాంతాల్లో రోజు మొత్తం అందుబాటులో ఉండాలి" అని మంత్రులకు ఆదేశాలు ఇచ్చారు. సోమవారం ఉదయం సీఎం రేవంత్‌రెడ్డి తన నివాసంలో అందుబాటులో ఉన్న మంత్రులతో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ నిర్వహించారు. ఈ భేటీలో ఉప ఎన్నికలో పార్టీ స్థితిగతులను డివిజన్‌ల వారీగా సమీక్షించారు. ఎన్నికల రోజు తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలపై చర్చించి, ప్రతి నేతకు స్పష్టమైన బాధ్యతలు అప్పగించారు. "పోలింగ్ రోజున తెల్లవారుజామునే కాంగ్రెస్ కార్యకర్తలు, మద్దతుదారుల ఓట్లు వేయించే ప్రక్రియ పూర్తి చేయాలి. ఓటర్లు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలింగ్ కేంద్రాలకు చేరేలా చూడాలి" అని సీఎం ఆదేశించారు. పోలింగ్ శాతం పెరిగితే కాంగ్రెస్ విజయం మరింత బలపడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. "ప్రతి ఓటు విలువైనది, కాబట్టి చివరి నిమిషం వరకు చురుకుగా ఉండాలి. ఎక్కువ మంది ఓటు వేస్తే మన గెలుపు తేడా పెరుగుతుంది" అని సీఎం మంత్రులకు తెలిపారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తో పాటు పలువురు మంత్రులు పాల్గొన్నారు.

## స్పీకర్ ఉద్దేశపూర్వకంగా ఎమ్మెల్యేల అనర్హత విచారణను ఆలస్యం చేస్తున్నారు

చేశారు. మొదటి పిటిషన్‌లో సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించారని స్పీకర్‌పై ధిక్కార చర్యలు తీసుకోవాలి అని విజ్ఞప్తి చేశారు. రెండవ పిటిషన్‌లో స్పీకర్ చర్య తీసుకోనందున ఆ 10మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలను నేరుగా సుప్రీంకోర్టే అనర్హులుగా ప్రకటించాలి అని కోరారు. ఈ రెండు పిటిషన్లను అత్యవసరంగా విచారించాలని న్యాయవాది మోహిత్ రావు మెన్షన్ చేశారు. అయితే సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం వెంటనే విచారణకు అంగీకరించలేదు. సీజేఐ వ్యాఖ్యానిస్తూ "నేను నవంబర్ 24న రిటైరవుతున్నా ఏమిటి? దాంతో సుప్రీంకోర్టు మూతపడదు కదా?" అని పేర్కొంటూ, అత్యవసర విచారణ అభ్యర్థనను నిరాకరించారు. తదుపరి సీజేఐ బాధ్యతలు స్వీకరించేవారి ముందే ఈ కేసు విచారణ కొనసాగుతుందని తెలిపారు. సుప్రీంకోర్టు ఇచ్చిన గడువులో విచారణ పూర్తిచేయడం సాధ్యంకాలేదని స్పీకర్ కార్యాలయం మరో పిటిషన్ (మిస్‌లీనియస్ అప్లికేషన్ - ఎంఏ) దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో విచారణకు మరో 8 వారాల గడువు ఇవ్వాలని సుప్రీంకోర్టును అభ్యర్థించింది.

# టీఆర్టీఎఫ్ సిరిసిల్ల మండల శాఖ ఎన్నికలు

**- టీఆర్టీఎఫ్ సిరిసిల్ల మండల అధ్యక్షునిగా పోతుగంటి రమేష్**
**- ప్రభుత్వం వెంటనే పీఆర్సీని అమలు చేయాలి**
**- టీఆర్టీఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 11 సిరిసిల్ల ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ సిరిసిల్ల మండల శాఖ ఎన్నికలు జిల్లా కేంద్రంలోని స్థానిక అశోక్ నగర్ లోని సెలెస్టియల్ హై స్కూల్లో జరిగినవి. మండల కమిటీని టీఆర్టీఏ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలోఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారిగాజిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్న గారి నారాయణ, పరిశీలకులుగా ఆసాని అనిల్ రెడ్డి లు ఈ ఎన్నికలు నిర్వహించగా టీఆర్టీఎఫ్ సిరిసిల్ల అధ్యక్షుడుగా పోతుగంటి రమేష్ (ఎం పి హెచ్ ఎస్ రాజీవ్ నగర్) ను ప్రధాన కార్యదర్శిగా పెరుక వెంకటేశ్వరరావు (ఎంపీపీ ఎస్ శాంతినగర్ సిరిసిల్ల) ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా ఎ . వైదేహి, సామల రాములు, చేక్కిళ్ళ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కౌన్సిలర్లుగా ఇప్పకాయల ప్రకాష్, కోటగిరి ఆంజనేయులు, మిట్టపల్లి వసంత, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్న గారి నారాయణలు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం సాధ్యమైనంత త్వరగా ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన సవరణ నివేదికను తెప్పించుకుని పి.ఆర్.సిని అమలు చేయాలన్నారు. పిఆర్సి గడువు సుమారు రెండున్నర సంవత్సరములు గడిచి పోయిందన్నారు. అదేవిధంగా పెండింగ్ డీఏలు, మెడికల్ బిల్స్, ఇతరత్రా ఏరియర్స్ బిల్స్ సంబంధించి అన్ని విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. ఉపాధ్యాయ హెల్త్ కార్డ్స్ త్వరగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం టెట్ మినహాయింపు విషయంలో చొరవ తీసుకోని 2010కి ముందు నియామకమైన ఉపాధ్యాయులకు మినహాయించేలా కృషి చేయాలని కోరారు. 190 జీవోకు సంబంధించి శాశ్వత ప్రతిపాదికన స్థానికత ఆధారంగా అందరినీ అడ్జస్ట్ చేయాలని కాంగ్రెస్ మ్యానిపెస్టోలో పేర్కొన్న విధంగా మాట నిలుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్,



జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ,పోతుగంటి రమేష్,పేరుక వెంకటేశ్వరరావు, గుగులోత్ రమేష్ నాయక్, పులి ప్రవీణ్ కుమార్, కోల వినయ్ కుమార్, గాజేంగి విష్ణు, మామిడాల రమేష్, సుల్తాన్ రాజు, గోలి రాధకిషన్, బూట్ల శ్రీనివాస్, సామల రాములు, ఇప్పకాయల ప్రకాష్ కోటగిరి ఆంజనేయులు, ఎ. వైదేహి, మిట్టపల్లి వసంత తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక ప్రకారం చదివి. ఉన్నత స్థానాలకు ఎదగాలి

**- విద్యతోనే మార్పు సాధ్యం**
**- ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్**
**- టీఎంఆర్ఈఐఎస్ విద్యాలయంలో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు**
**- అలరించిన విద్యార్థుల నృత్యాలు**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 11 సిరిసిల్ల ప్రతినిధి తంగళ్లపల్లి,**

విద్యార్థినులు ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకల సందర్భంగా తంగళ్లపల్లి టీఎంఆర్ఈఐఎస్ విద్యాలయం మంగళవారం ఘనంగా నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు, బాలకార్మిక నిర్మూలన అంశాలపై ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఇంటర్ విద్యార్థులు ఏమి చదువుతున్నారు? తర్వాత ఏమి చదువుతారు? వారు ఆసక్తి ఏంటి? అని ఇంచార్జి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పలువురు టీచర్లకు ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను నిర్వాహకులు సన్మానించారు.ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రతి విద్యార్థిని నిత్యం తమ విద్యాలయంలోని లైబ్రరీలో బుక్స్, దిన పత్రికలు చదవాలని సూచించారు. సోషల్ మీడియా కు దూరంగా ఉండాలని, పుస్తకాలకు దగ్గరగా ఉండాలని పిలుపు ఇచ్చారు. విద్యార్థిని కుటుంబ నేపథ్యం ఎలా ఉన్నా సరే అత్యున్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. విద్యతోనే వ్యక్తిగత, సామాజిక మార్పు సాధ్యమని పేర్కొన్నారు. పలు ఉదాహరణలు వివరించారు. మంచిగా చదివే వారికే ఉన్నత అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. అన్ని తరగతుల సిలబస్ ఫిబ్రవరిలోగా పూర్తి చేయాలని, గత పది సంవత్సరాల బోర్డ్ పరీక్ష పేపర్స్ తీసుకొని, ఫైనల్ పరీక్ష వరకు సాధన చేయించాలని ఆదేశించారు. ఈ విద్యాలయం నుంచి విద్యార్థులు వచ్చే ఏడాది పలు జాతీయ విద్య సంస్థల్లో సీటు సాధించాలని ఆకాంక్షించారు.ప్రతి విద్యార్థిని మంచిగా విద్యను అభ్యసించి టీచర్, లాయర్, ఇంజనీర్, డాక్టర్ తదితర వృత్తులు వివిధ ఉద్యోగాల్లో స్థిరపడాలని, ఆర్థికంగా స్వతంత్రత సాధించాలని సూచించారు. ఇష్టపడి చదివి.. ప్రతి సబ్జెక్టులో రాణించాలని, పోషకాహారం నిత్యం తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి భారతి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, తహసీల్దార్ జయంత్, ప్రిన్సిపాల్ ఉర్సా ఫాతిమా. మైనార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# ఏటీసీతో ఉపాధి అవకాశాలు మెరుగు

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- మండేపల్లిలోని ఏటీసీ కేంద్రంలో పరిశీలన**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 11 తంగళ్ళపల్లి**

అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ)తో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని ఏటీసీ కేంద్రాన్ని మంగళవారం పరిశీలించారు.ఏటీసీలోని సీ ఎన్ సీ మ్యాచింగ్ టెక్నీషియన్, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, ఇండస్ట్రీయల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫాక్చరింగ్ టెక్నీషియన్, మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ టెక్నీషియన్, మెకానిక్ ఎలెక్ట్రిక్ వెహికల్, వర్చువల్ అనాలిసిస్ అండ్ డిజైనర్ ఎఫ్ఈఎం కోర్సుల్లో బాగంగా వివిధ యంత్రాలపై శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు. ఎక్కడి నుంచి వస్తున్నారు? విద్య బోధన, ప్రాక్టికల్ అంశాలపై పలు ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. మొత్తం ఎంత విద్యార్థులు చదువుతున్నారని ప్రిన్సిపాల్ ను అడగగా, 172 మంది విద్యార్థులకు గాను 166 మంది చదువుతున్నారని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి ప్రిన్సిపాల్ తీసుకెళ్లారు. వివిధ కోర్సుల ల్యాబ్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. యువత ఏటీసీ సెంటర్లు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తరగతులకు వచ్చే విద్యార్థులు ప్రతి అంశాన్ని లోతుగా తెలుసుకోవాలని, ప్రాక్టికల్ ను కూడా నిత్యం సాధన చేయాలని సూచించారు. ఈ దశలో నేర్చుకున్న అంశాలు ఉద్యోగానికి, వృత్తి జీవితంలో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి నిముషం విలువైనదని, తరగతులను వినియోగించుకోవాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ కవిత, తహసీల్దార్ జయంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మొబైల్ ఫోన్స్ అందజేసిన సిద్దిపేట వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు.

**మేకార్తి దినపత్రిక నవంబర్ 11 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ సి ఈ ఐ ఆర్ టెక్నాలజీతో సహాయంతో ఫోన్స్ స్వాధీనం చేసుకుని తిరిగి బాధితులకు అప్పగించిన సిద్దిపేట వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు. ఈ సందర్భంగా సిద్దిపేట వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు మాట్లాడుతూ కడమంచి కవిత, ముద్రతి చరణ్, లక్ష్మి, రవి ప్రసాద్, షాదుల్లా పట్టణంలో నెల రోజుల క్రితం ఫోన్లు పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ లో వచ్చి దరఖాస్తు ఇవ్వగా ఫోన్ నెంబర్ ను మరియు ఐ ఎం ఈ ఐ నంబర్ ను సి ఈ ఐ ఆర్ పోర్టల్ నందు అప్లోడ్ చేయడం జరిగింది. ఫోను దొరికిన అతని వద్ద నుండి రికవరీ చేసి సంబంధిత బాధితునికి అప్పగించడం జరిగింది.ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే, లేదా గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయిన వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని,



తద్వారా కోల్పోయిన ఫోన్ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మరియు ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని సూచించారు.

## ఎల్ ఓ సి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్

**మేకార్తి దినపత్రిక నవంబర్ 11 జగిత్యాల**

జగిత్యాల జిల్లా కు చెందిన కూర్మ రాజవ్వ అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారికి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 75,000 వేలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.. కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు





CHIEF MINISTER'S OFFICE

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన లారీ వ్యక్తి మృతి

**మేకార్తి దినపత్రిక నవంబర్ 11 ప్రతినిధి**

కథలాపూర్ మండలం పోశానిపేట లో ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొట్టిన ఘటన పోసానిపేట గ్రామ శివారులో చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కథలాపూర్ మండలం పోసానిపేట గ్రామానికి చెందిన జవిడి రఘుపతి రెడ్డి (35) అనే యువకుడు తండ్రియాలలో గల ఓ పెట్రోల్ బంక్ లో పెట్రోల్ ఫిల్ చేసుకొని పోసానిపేట గ్రామం వైపున వెళ్తున్నాడు అదే సమయంలో కోరుట్ల నుండి అతివేగంతో వస్తున్న లారీ గుజరాత్ నుండి విజయవాడ వెళ్తున్న క్రమంలో బైక్ ను ఢీ కొట్టింది ఈ ప్రమాదంలో జవిడి రఘుపతి రెడ్డి అనే యువకుడు స్పాట్లోనే మృతి చెందాడు మృతునికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు మృతుడిది చిన్న వయసు కావడంతో పరిసర ప్రాంతాల్లో బంధువుల నూతనలతో మిన్నంటాయి ప్రమాద స్థలానికి చేరుకున్న ఎస్ఐ నవీన్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమం

**మేకార్తి దినపత్రిక నవంబర్ 11 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాల భాగంగా, పోలీస్ కమిషనర్ ఎస్ఎం. విజయ్ కుమార్ ఐపీఎస్ ఆదేశానుసారం, జిల్లాలోని వివిధ పాఠశాలల్లో మరియు ఆన్లైన్ ద్వారా డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండాలి" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించబడినాయి.ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థిని, విద్యార్థులను పోలీస్ కమిషనర్ ఎస్ ఎం. విజయ్ కుమార్ ఐపీఎస్ అభినందించి, వారికి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డ్రగ్స్ మన సమాజాన్ని, ముఖ్యంగా యువతను నాశనం చేస్తున్నాయి. విద్యార్థులు డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల నుంచి పూర్తిగా దూరంగా ఉండి, చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలి. సమాజంలో డ్రగ్స్ రహిత వాతావరణం నెలకొనేందుకు ప్రతి విద్యార్థి భాగస్వామ్యం కావాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ( అడ్మిన్) సిహెచ్. కుశాల్కర్, పోలీస్ అధికారులు, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వడ్డెర కులస్తున్ని దాడికి పాల్పడిన నిందితుడు గాంధీ రెడ్డి అరెస్ట్

**- సిద్ధిపేట 2 టౌన్ పోలీస్ స్టేషన్.**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 10 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

మందపల్లి శివారులో డి ఎక్స్ ఎన్ కంపెనీ దగ్గర్లో కట్ రౌతు తరలిస్తుండగా మెట్పల్లి గ్రామానికి చెందిన ఫిర్యాదుదారుడు కుంచెం రవి తండ్రి మైసయ్య వయస్సు 33, కులం వడ్డెర, అను అతని ట్రాక్టర్ అపి ఇష్టం వచ్చినట్లు తిట్టి, కులా%శీ% పేరుతో తిట్టి, చేతులతో కొట్టిన నిందితుడు గాంధీ రెడ్డి అనునతని పై టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా , ఎస్ ఐ అసిఫ్ కేసు నమోదు చేశారు. కేసు సమయం లో పరారీలో ఉన్న నిందితుడు కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టగా దానిలో భాగంగా గుండ్లపల్లి టోల్ ప్లాజా వద్ద గాంధీ రెడ్డి ని అదుపులోకి తీసుకొని స్టేషన్ తరలించి అరెస్ట్ చేసి జ్యాడిషల్ రిమాండ్ నిమిత్తం కోర్ట్ లో హాజరు పరిచారు.ఈ సందర్భంగా టూ టౌన్ ఇంచార్జి ఇన్స్పెక్టర్ వాసుదేవ్ రావు మాట్లాడుతూ ఎవరైనా దాడులకు పాల్పడడం , చట్ట వ్యతిరేక మైన చర్యలకు పాల్పడితే వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటాము అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఆసిఫ్, మరియు టూ టౌన్ పోలీస్ స్టేషన్ క్రైమ్ సిబ్బంది కనకరాజు, సందీప్ రెడ్డి పాల్గొన్నారు.



## కవి, రచయిత, తెలంగాణ సాహితీ శిఖరం అందెశ్రీకి అశ్రు నయనాలతో అంతిమ వీడ్కోలు

మేకార్తి దినపత్రిక



పలికాను. బరువెక్కిన గుండెతో పాడి మోసి ఆయనతో నాకున్న అనుబంధపు రుణం తీర్చుకున్నాను. తన గళంతో, కలంతో జాతిని జాగృత పరిచి, తెలంగాణ సమాజాన్ని నిత్య చైతన్యవంతంగా ఉంచేందుకు శ్రమించిన ఆయన తెలంగాణ గుండెల్లో ఎప్పటికి మరచిపోలేని జ్ఞాపకంగా ఉంటారు. జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం" అని పాడే ప్రతి గొంతులో ఆయన ప్రతిధ్వనిస్తారు.

## రెండు పాడి బర్రెలు మృతి

మేకార్తి దినపత్రిక నవంబర్ 11 ముస్తాబాద్





రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ గ్రామానికి చెందిన పాడి రైతు పెంట సత్తయ్యకు పెద్ద నష్టం జరిగింది. ఆయనకు చెందిన రెండు పాడి బర్రెలు అనారోగ్యంతో మృతిచెందాయి. ఈ రెండు బర్రెలు సుమారు విలువ రెండు లక్షలయాభై వేల రూపాయలు ఉంటుందని,తన జీవనాధారం పాడి పరిశ్రమపై ఆధారపడి ఉన్న సత్తయ్య ఇప్పుడు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పాడి రైతుకు తక్షణ ఆర్థిక సహాయం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ అధికారులు సంఘటన స్థలాన్ని సందర్శించి, నష్టం వివరాలను పరిశీలించి తగిన పరిహారం ప్రకటించాలన్నారు.

## యూనియన్ బ్యాంక్ 107వ ఫౌండేషన్ డే వేడుకలు..

మేకార్తి, దినపత్రిక నవంబర్ 11:



యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 107వ ఫౌండేషన్ వేడుకలు రాంనగర్ లోని యూనియన్ బ్యాంక్ లో ఘనంగా జరిగాయి. మంగళవారం బ్యాంకులో మేనేజర్ మినాతి బోయ్, బ్యాంకు ఉద్యోగులు సిబ్బంది సమక్షంలో కస్టమర్ల తో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మినాతి బోయ్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంకు కస్టమర్లకు మరింత మెరుగైన సేవలందించేందుకు ముందుంటామని తెలిపారు. రానున్న రోజుల్లో వినియోగదారులకు సులభతరంగా బ్యాంకు సేవలు అందుతాయని చెప్పారు. పెరుగుతున్న టెక్నాలజీకి తగ్గట్టుగా బ్యాంకు లావాదేవీల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉంటూ వృద్ధులు మహిళలు ఎటువంటి ఓటీపీలకు స్పందించద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు కోటేశ్వరరావు, గురు శంకర్, గంగారత్నం, సిబ్బంది లింగమ్మ, ఇంతియాజ్ తో పాటు కస్టమర్లు పాల్గొన్నారు.

## పంచతంత్ర పాఠశాలలో ఘనంగా రైతు దినోత్సవం

మేకార్తి దినపత్రిక నవంబర్ 11
సిద్ధిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.





చేర్యాల పట్టణ కేంద్రంలో పంచతంత్ర పాఠశాలలో బాలల దినోత్సవం పురస్కరించుకొని ముందుగా పాఠశా లలో రైతు దినోత్సవం జరుపుకున్నారు. చిన్నారులు రైతువేషధారణ లో వచ్చి అందర్నీ ఆకట్టుకున్నారు. రైతు జీవితం ఎలా ఉంటుందో కళ్ళకు కట్టినట్టు వారి వేషధారణలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్యామల మాట్లాడుతూ రైతు లేనిది రాజ్యం లేదు. కాబట్టి రైతులు యొక్క విశిష్టతను తెలియజేసి ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఎంతో ఆనందకరం అని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పద్మశాలి ఆత్మీయ సమావేశంలో మంత్రి జూపల్లి

మేకార్తి దినపత్రిక నవంబర్ 11 ప్రతినిధి



హైదాబారద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ లోని శంకర్ లాల్ నగర్ లోగల షంషేర్ ఫంక్షన్ హాల్ నిర్వహించిన పద్మశాలి అల్పాహార ఆత్మీయు సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణ రావు ,మాజీ ఎంఎల్సీ రాములు నాయక్, తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఎర్రగడ్డ డివిజన్ లోని పద్మశాలీలు ఏకగ్రీవంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతు తెలిపారు.

# హలో మాదిగ -నవంబర్ 17 న చలో ఢిల్లీ.

- చీఫ్ జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ..
- ఢిల్లీ కి పిలుపు నిచ్చిన మందకృష్ణ మాదిగ.
- ముంబై లో భవిష్యత్ కార్యాచరణ సమావేశం.



మేకార్తి దినపత్రిక నవంబర్ 11 (ప్రతినిధి)

పద్మశ్రీ అవార్డ్ అందుకున్న తర్వాత మొదటిసారి ముంబాయి వచ్చిన మందకృష్ణ మాదిగ కు మహారాష్ట్ర ఎమ్మార్పీఎస్ మాతంగ్ అరక్షన్ సంఘర్ష్ సమితి తెలుగు మాదిగ మహాసంఘం, సంత్ చెన్నయ్య మాదిగ సేవా సంఘ్ లకు చెందిన కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.సోమవారం మధ్యాహ్నం దాదర్ లో గల ఆంధ్రమహాసభ జింఖాన ఆడిటోరియంలో మాదిగల భవిష్యత్ కార్యాచరణ సమావేశానికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ఇంచార్జ్ అజిత్ కేసల్కర్ ఆత్మీయ అతిధిగా పాల్గొనగా బహుజన సాహిత్య అకాడమీ మహారాష్ట్ర శాఖ అధ్యక్షుడు రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామ వాస్తవ్యులు నాగెల్ల దేవానంద్ ఈ సభకు అద్యక్షత వహించారు. అనంతరం మందకృష్ణ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలైనా ఈ సమాజం దలితులంటే ఇంకా చిన్న చూపే చూస్తుందన్నారు.దానికి ఉదాహరణ మొన్న సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పట్ల జరిగిన దాడే నిదర్శనమని దలితులు ఎంత పెద్దస్థాయికి ఎదిగినా వారి ప్రోటోకాల్ దొరకదు తగిన ప్రాధాన్యత ఇవ్వరని ఈ సందర్భంగా గుర్తు





చేశారు.రాజకీయాల్లో ఉన్న ఎందరో ప్రతీ రాష్ట్రం నుండి జాతీయ స్థాయిలో ఎదిగిన మన నాయకులు ఇలాంటి విషయాలపై సీరియస్ గా తీసుకోవాలన్నారు.జస్టిస్ గవాయ్ పై జరిగిన అన్యాయన్ని ఖండిస్తూ అందుకు కారణమైన వారికి కఠినంగా శిక్ష పడాలని ఘటనపట్ల నిర్లక్ష్యం చూపుతున్న వ్యవస్థలకు తగిన గుణపాఠం చెప్పే వరకు మన పోరాటం ఆపవద్దని కోరుతూ..ఈ దేశానికి భారత రాజ్యాంగం అందించిన ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహేబ్ అంబేడ్కర్ నివసించిన ఈ గడ్డమీద నుండి మాటిస్తున్నా మీకు అండగా నేనుంటానని భరోసా కల్పించారు. దలితుల ఆత్మగౌరవ ప్రదర్శన కోసం ఈ నెల 17 చలో డిల్లీలికార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో దలితుల శక్తి చూపించి మాదిగల సత్తా ఏంటో చూపించాలన్నారు.ఈ కార్యక్రమంలో ముంబాయి ఎమ్మార్పీఎస్ ప్రతినిదులు ఎర్రోళ్ళ శంకర్, సంటి శంకర్ , కృష్ణ చెన్నారం , తెలుగు మాదిగ మహ సంఘం ముంబాయి అడ్వైజర్ కొమ్ము రంగరాజు , అద్యక్షులు ఎరులా లక్ష్మన్ , ప్రధాన కార్యదర్శి , సంత్ చెన్నయ్య మాదిగ సమాజ్ ధారావి. ప్రధాన కార్యదర్శి కృష్ణ జటల్ వార్ , వైస్ ప్రెసిడెంట్ అనిల్ మినస పురం , క్యాషియర్ సోమ్ నాథ్ ఎరూర్ , జాయింట్ సెక్రటరి రవి త మరాఠి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్టిఎఫ్ ముస్తాబాద్ మండల శాఖ ఎన్నికలు

- టిఆర్టిఎఫ్ ముస్తాబాద్ మండల అధ్యక్షునిగా మహేషుని లక్ష్మీనారాయణ
- ప్రభుత్వం వెంటనే పిఆర్సిని అమలు చేయాలి
- టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్

మేకార్తి దినపత్రిక నవంబర్ 11 ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ ముస్తాబాద్ మండల శాఖ ఎన్నికలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముస్తాబాద్ లో జరిగినవి. మండల కమిటీని టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలోఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారిగాజిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్న గారి నారాయణ, పరిశీలకులుగా రాష్ట్ర బాధ్యులు పోతుగంటి రమేష్ ఈ ఎన్నికలు నిర్వహించగా టిఆర్టిఎఫ్ ముస్తాబాద్ మండల అధ్యక్షుడుగా మహేషుని లక్ష్మీనారాయణ (జెడ్పి హెచ్ ఎస్ ఆవునూర్) ను, ప్రధాన కార్యదర్శిగా ఓరగంటి భాస్కరాచారి (జెడ్పిహెచ్ఎస్ నామాపూర్ ) ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా బెజుగామ పావనశ్రీ జిల్లా కౌన్సిలర్లుగా శనిగరం భాస్కర్, శాస్త్రుల శ్యామ్ సుందర్ శర్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్న గారి నారాయణలు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం సాధ్యమైనంత త్వరగా ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన సవరణ నివేదికను తెప్పించుకుని పి.ఆర్.సిని అమలు చేయాలన్నారు. పిఆర్సి గడువు సుమారు రెండున్నర సంవత్సరములు గడిచి పోయిందన్నారు. అదేవిధంగా పెండింగ్ డీఏలు, మెడికల్ బిల్స్, ఇతరత్రా ఏరియర్స్ బిల్స్ సంబంధించి అన్ని విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. ఉపాధ్యాయ హెల్త్ కార్డ్స్ త్వరగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర





ప్రభుత్వం టెట్ మినహాయింపు విషయంలో చొరవ తీసుకోని 2010కి ముందు నియామకమైన ఉపాధ్యాయులకు మినహాయించేలా కృషి చేయాలని కోరారు. 190 జీవోకు సంబంధించి శాశ్వత ప్రతిపాదికన స్థానికత ఆధారంగా అందరినీ అడ్జస్ట్ చేయాలని కాంగ్రెస్ మ్యానిపెస్టోలో పేర్కొన్న విధంగా మాట నిలుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ,
బెజుగామ పావన శ్రీ, శాస్త్రుల శ్యామ్ సుందర్ శర్మ, మహేషుని లక్ష్మీనారాయణ, ఓరగంటి భాస్కరాచారీ,శనిగరం భాస్కర్, పోతుగంటి రమేష్, పేరుక వెంకటేశ్వరరావు, గుగులోత్ రమేష్ నాయక్, పులి ప్రవీణ్ కుమార్, కోల వినయ్ కుమార్, గాజెంగి విష్ణు, మామిడాల రమేష్, సుల్తాన్ రాజు, గోలి రాధకిషన్, సామల రాములు, ఇప్పకాయల ప్రకాష్ కోటగిరి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# భారత వైద్య చరిత్రలో కొత్త అధ్యాయం.. సహజ మరణం తర్వాత అవయవదానం!

- దేశంలోనే తొలిసారిగా సహజ మరణం పొందిన వ్యక్తి నుంచి అవయవాల సేకరణ
- ఢిల్లీ మణిపాల్ ఆసుపత్రి వైద్యులు సాధించిన ఘనత
- 'నార్మోథెర్మిక్ రీజనల్ పర్ఫ్యూజన్' అనే ప్రత్యేక ప్రక్రియ వినియోగం
- గుండె ఆగిపోయిన 5 నిమిషాల తర్వాత కాలేయం, కిడ్నీల సేకరణ
- మోటార్ న్యూరాన్ వ్యాధిగ్రస్థురాలు గీతాచావ్లా అవయవదానంతో ఆదర్శం
- బ్రెయిన్‌డెడ్ కేసుల్లోనే సాధ్యమనుకున్న అవయవదానంలో కొత్త శకం



మేకార్తి దినపత్రిక నవంబర్ 11
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

భారత వైద్య రంగంలో ఓ చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. దేశంలోనే మొట్టమొదటిసారిగా, సహజంగా మరణించిన వ్యక్తి నుంచి వైద్యులు విజయవంతంగా అవయవాలను సేకరించారు. ఢిల్లీలోని మణిపాల్ ఆసుపత్రి వైద్యులు ఈ అరుదైన ఘనత సాధించారు. ఈ సంఘటనతో అవయవదానంపై ఉన్న పరిమితులు తొలగిపోయి, కొత్త ఆశలు చిగురిస్తున్నాయి.సాధారణంగా మన దేశంలో బ్రెయిన్‌డెడ్ అయిన వారి నుంచి మాత్రమే అవయవాలను సేకరిస్తారు. అంటే, మెదడు పనిచేయడం ఆగిపోయినా గుండె కొట్టుకుంటున్న వారి నుంచే అవయవదానానికి చట్టపరమైన అనుమతి ఉంది. కానీ, ఢిల్లీ వైద్యులు 'నార్మోథెర్మిక్ రీజనల్ పర్ఫ్యూజన్' అనే ప్రత్యేక ప్రక్రియ ద్వారా సహజ మరణం తర్వాత కూడా అవయవాలను సేకరించి కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు.మోటార్ న్యూరాన్ వ్యాధితో బాధపడుతున్న 55 ఏళ్ల గీతాచావ్లా ఊపిరితిత్తుల సమస్యతో ఆసుపత్రిలో చేరారు. ఆమె ముందుగానే తన అవయవాలను దానం చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. నవంబర్ 6వ తేదీ రాత్రి 8.43 గంటలకు ఆమె గుండె ఆగిపోవడంతో సహజంగా మరణించారు. చట్టపరమైన నిబంధనల దృష్ట్యా, ఆమె మరణించిన ఐదు నిమిషాల తర్వాత వైద్యులు ఈ ప్రత్యేక ప్రక్రియను ప్రారంభించారు.ఈ విధానంలో పంప్ ద్వారా ఆమె పొత్తికడుపు భాగానికి రక్త ప్రసరణను కృత్రిమంగా పునరుద్ధరించారు. దీనివల్ల కాలేయం, మూత్రపిండాలు పాడవకుండా సజీవంగా ఉన్నాయి. అనంతరం వాటిని విజయవంతంగా సేకరించి, అవసరమైన వారికి అమర్చారు. ప్రపంచవ్యాప్తంగా ఈ ప్రక్రియ గత రెండు దశాబ్దాలుగా వాడుకలో ఉన్నప్పటికీ, మన దేశంలో దీనిని చేపట్టడం ఇదే ప్రథమం. ఈ విజయంతో దేశంలో అవయవాల కొరతను అధిగమించేందుకు ఒక కొత్త మార్గం తెరుచుకున్నట్లయింది. గీతాచావ్లా కుటుంబం తీసుకున్న గొప్ప నిర్ణయం, వైద్యుల నైపుణ్యం ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తోంది.

# టీఆర్టీఎఫ్ ఎల్లారెడ్డిపేట మండల శాఖ ఎన్నికలు

**- టిఆర్టిఎఫ్ ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షునిగా గుగులోత్ రమేష్ నాయక్**
**- 2010కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపునివ్వాలి**
**- టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్**


గుగులోత్ రమేష్ నాయక్


పులి ప్రవీణ్ కుమార్

మేకార్తి దినపత్రిక నవంబర్ 11. సిరిసిల్ల ప్రతినిధి
నేడు తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ ఎల్లారెడ్డిపేట మండల శాఖ సమావేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొప్పాపూర్ యందు ఆదివారం మధ్యాహ్నం 12:30 గంటలకు జరిగినది. ఇట్టి సమావేశానికి సభాధ్యక్షులుగా టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ వ్యవహరించినారు. ఎల్లారెడ్డి పేట మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగినది. ఈ మండల శాఖ ఎన్నికల అధికారిగా టిఆర్టి రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ వ్యవహరించగా ఎన్నికల పరిశీలకులుగా టిఆర్టిఎఫ్ రాష్ట్ర బాధ్యులు ఆసాని అనిల్ రెడ్డి వ్యవహరించారు. నూతన కార్యవర్గం. టిఆర్టిఎఫ్ ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులుగా గుగులోతు రమేష్ నాయక్ (మ్యాథ్స్ స్కూల్ అసిస్టెంట్ జెడ్ పి హెచ్ ఎస్ బొప్పాపూర్) ఎల్లారెడ్డిపేట మండల ప్రధాన కార్యదర్శి గా పులి ప్రవీణ్ కుమార్ (ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ జెడ్ పి హెచ్ ఎస్ బండ లింగంపల్లి ) లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఉపాధ్యక్షులుగా మూడ్ సురేందర్,కత్తి శైలజ, రాష్ట్ర కౌన్సిలర్లు గా మూడ్ భరత్, రాచర్ల శ్రీనివాసశర్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తదనంతరం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్నికైన గుగులోతు రమేష్ నాయక్, పులి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... తమను మండల అధ్యక్ష ప్రధానకార్యదర్శులుగా ఎన్నుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని, తమ ఎన్నికకు సహకరించిన జిల్లా శాఖకు కృతజ్ఞతలు తెలియజేశారు. వృత్తి నిబద్ధతతో వ్యవహరిస్తూ సంఘ ఆదేశాలకు కట్టుబడి ఉంటామన్నారు. ఈ సందర్భంగా టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ... పిఆర్సి, పెండింగ్ డీఏలు, మెడికల్ బిల్స్, ఇతరత్రా ఏరియర్స్ బిల్స్ సంబంధించి అన్ని విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఉపాధ్యాయ హెల్త్ కార్డ్స్ త్వరగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం టెట్ మినహాయింపు విషయంలో చొరవ తీసుకోని 2010కి ముందు నియామకమైన ఉపాధ్యాయులకు మినహాయించేలా కృషి చేయాలని కోరారు. 190 జీవోకు సంబంధించి శాశ్వత ప్రతిపాదికన స్థానికత ఆధారంగా అందరినీ అడ్జస్ట్ చేయాలని కాంగ్రెస్ మ్యానిపెస్టోలో పేర్కొన్న విధంగా మాట నిలుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ, గుగులోత్ రమేష్ నాయక్, పులి ప్రవీణ్ కుమార్, మూడ్ భరత్, రాచర్ల శ్రీనివాసశర్మ, మూడ్ సురేందర్ పోతుగంటి రమేష్, కోల వినయ్ కుమార్, గాజేంగి విష్ణు, మామిడాల రమేష్, సుల్తాన్ రాజు, గోలి రాధకిషన్, బూట్ల శ్రీనివాస్, పేరుక వెంకటేశ్వరరావు, సామల రాములు, ఇప్పకాయల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక కవికి ఇంతకన్నా ఏం కావాలి?

మేకార్తి దినపత్రిక నవంబర్ 11 ప్రతినిధి



నేనైతే, ఒక కవి పాడెను మోసిన ముఖ్యమంత్రిని ఇంతవరకు చూడలేదు. గత ప్రభుత్వాల అధినేతలు రాజాంతఃపురాలలో ఉండి శ్రద్ధాంజలి సందేశాలను పంపిన వారే కానీ, ఇలా ఒక కవి అంతిమయాత్రలో పాల్గొన్న వారు లేరు.
ఈ విషయంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రోటోకాల్ ను పక్కన పడేసి, మట్టిలో కలిసి మాయమైపోతున్న అందెశ్రీ పార్థివ శరీరం పక్కన నిలవడం, చివరిసారిగా, దింపుడు కళ్ళెం దగ్గర చెవిలో పిలవడం, నోట్లో పాలు పోయడం, అతనికి అందెశ్రీ పట్ల ఉన్న అభిమానానికి, ప్రేమకు తార్కాణం.
రాజకీయాలు, ద్వేషాలు వదిలి, సజల నయనాలతో ఈ దృశ్యాన్ని వీక్షించండి.

# పెరుగుతున్న చలి తీవ్రత.. వాతావరణ శాఖ హెచ్చరిక

మేకార్తి దినపత్రిక నవంబర్ 11 ప్రతినిధి



పెరుగుతున్న చలి తీవ్రత.. వాతావరణ శాఖ హెచ్చరిక తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత క్రమంగా పెరుగుతోంది. సోమవారం తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లాలో 10.4 డిగ్రీలు, ఆసిఫాబాద్ లో 10.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా.. నేటి(మంగళవారం) నుంచి మరింత కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. పలు జిల్లాల్లో కనిష్ఠంగా 9-12 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశముందని చెబుతున్నారు. అటు ఏపీ లోని విశాఖ, మన్యం జిల్లాలో చలి తీవ్రత పెరిగే ఛాన్స్ ఉందని చెబుతున్నారు.

# మధ్యాహ్న భోజనం పై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**- మెనూ పాటించకుంటే చర్యలు తప్పవని హెచ్చరిక**





మేకార్తి దినపత్రిక నవంబర్ 11 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
ములుగు మండలంలోని క్షీరసాగర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించారు. వంట గదికి వెళ్ళి మధ్యాహ్న భోజన ప్రక్రియను పరిశీలిస్తూ రోజు మెనూ ప్రకారం రుచికరంగా వండాలని, వంట గది పరిసరాలు ఎల్లప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని వంట సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు చదువు, భోజనం విషయంలో ఎలాంటి కొరత లేకుండా చూసుకోవాలని పాఠశాల ప్రాంగణం శుభ్రంగా ఉంచుకోవాలని ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులను ఆదేశించారు. తరగతి కి వెళ్ళి కాసేపు విద్యార్థులతో పలకరించారు. అన్ని సబ్జెక్ట్స్ పైన పట్టు సాధించాలని, సమయం వృధా చేయకుండా ఒక లక్ష్యం పెట్టుకుని చదవాలని విద్యార్థులకు సూచించారు. కఠిన సబ్జెక్టు లను ఎక్కువ ఫోకస్ పెట్టి ఎక్కువ సార్లు చదివితే పట్టు సాధించవచ్చని ఎలాంటి డౌట్లు వచ్చిన ఉపాధ్యాయులకు తెలిపి పరిష్కరించుకోవాలనీ తెలిపారు. అనంతరం మండలంలోని వంటిమామిడి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మెనూ ప్రకారం కాకుండా అన్నం, ఒక కూర మాత్రమే వండినందుకు ఆగ్రహం వ్యక్తం చేశారు. సాంబారు చేయకుండా ఒక్క కూర విద్యార్థులకు సరిపోతుందా అని ప్రిన్సిపల్ పైన మండిపడ్డారు. తప్పనిసరిగా మెనూ పాటించాలని లేనియెడల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# డేంజర్ జోన్‌లో ఢిల్లీ పాఠశాలలకు ప్రభుత్వం కీలక ఆదేశాలు

మేకార్తి దినపత్రిక నవంబర్ 11 ప్రతినిధి



డేంజర్ జోన్‌లో ఢిల్లీ పాఠశాలలకు ప్రభుత్వం కీలక ఆదేశాలు
దీపావళి తర్వాత ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్ర స్థాయికి చేరడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని 5వ తరగతి వరకు పాఠశాలలను హైబ్రిడ్ మోడ్‌లో నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. తల్లిదండ్రుల సౌకర్యాన్ని బట్టి విద్యార్థులు ఆన్‌లైన్ లేదా ప్రత్యక్ష తరగతులకు హాజరు కావచ్చని తెలిపింది. పంటల దహనం, పండగ టైంలో ఫైర్‌క్రాకర్ల ప్రభావంతో ఏ క్యూ ఐ ప్రమాద స్థాయిలో ఉండటంతో ఈ చర్యలు తక్షణం అమల్లోకి తెచ్చినట్లు విద్యాశాఖ అధికారులు వెల్లడించారు.

# ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి





**- నివాళులు అర్పించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

మేకార్తి దినపత్రిక నవంబర్ 11 సిరిసిల్ల ప్రతినిధి
స్వాతంత్ర సమర యోధుడు, భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకల కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి ఇంచార్జి కలెక్టర్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో, దేశ విద్యా వ్యవస్థ నిర్మాణంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ అందించిన సేవలను కొనియాడారు. ఇక్కడ మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి భారతి, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సే నోటో డ్రగ్స్ పోస్టర్ ఆవిష్కరణ

మేకార్తి దినపత్రిక, నవంబర్ 11 ముస్తాబాద్



ముస్తాబాద్ మండల పోలీస్ స్టేషన్ లో సే నోటో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీసెస్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ కరీంనగర్ ఆదేశాల మేరకు, రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ మెంబర్స్ ఆధ్వర్యంలో, మంగళ వారంరోజున ముస్తాబాద్ మండల ఎస్ ఐ చిందం. గణేష్ తాసిల్దార్ రామచందర్ ఆధ్వర్యంలో సే నోటో డ్రగ్స్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఎస్ ఐ.గణేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, యూత్ చెడు వ్యసనాలకు అలవాటు పడవద్దని, చెడు వ్యసనాలు అలవాటు పడి మీ భవిష్యత్తు ఖరాబ్ చేసుకోవద్దని కేసుల బారిన పడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ లాల్ మహమ్మద్,జిల్లా అధ్యక్షులు అనుముల శ్రీకాంత్ రెడ్డి,ఊడుగుల సురేందర్, జిల్లా ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కస్తూరి రామచంద్రారెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ సుద్దమల్ల శ్రీనివాస్, జిల్లా కోఆర్డినేటర్ గుంటి తిరుపతి, జిల్లా సెక్రెటరీ చర్లపల్లి శ్రీనివాస్ రెడ్డి ,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జంపల్లి, అనిల్, తదితరులు ఉన్నారు.

# యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు

**- రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న సాయికి సన్మానం**
**- బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం**

మేకార్తి దినపత్రిక నవంబర్ 11 వేములవాడ
వేములవాడ రూరల్ మండలం నమిలిగుండుపల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వంగపల్లి మల్లేశం కుమారుడు వంగపల్లి మనీ సాయి వర్మ భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకున్నందుకు సోమవారం వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు గుడిసె సదానందం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ సాయి వర్మ 2019-2023 సంవత్సరములో సీఎంఆర్ కాలేజీలో బీటెక్ చదువుతున్న సమయంలో స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ తరపున సమాజ సేవ చేసినందుకు తెలంగాణ రాష్ట్రం తరపున అవార్డు తీసుకోవడం ఆనందనీయమని, యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉంటుందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సేవలు అందిస్తున్న ఆటోడ్రైవర్

**గంభీరావుపేట మండల కేంద్రంలో బ్రిడ్జినిర్మానం పనులు పూర్తి కాకపోవడం తో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఆటో డ్రైవర్లు పెద్దమ్మ స్టేజి ఉండి**

మేకార్తి దినపత్రిక నవంబర్,11 గంభీరావుపేట



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి కాకపోవడంతో రాకపోకలకు వాహనాదారులకు ప్రజలకు ఇబ్బంది గా కలుగుతున్నందువల్ల ఆటో యూనియన్ ప్రజల సౌకర్యార్థం పెద్దమ్మ స్టేజి వద్ద రాత్రి 8 గంటల వరకు ఉండి సేవలందిస్తున్నారు. త్వరితగతిగా బ్రిడ్జి పనులు పూర్తిచేసి రవాణా సౌకర్యాలు మెరుగుపరచాలని ఆటో యూనియన్ తరపున కోరుచున్నారు.

# అభ్యర్థికి పోలింగ్ కేంద్రాలు తిరిగే హక్కు లేదా.ఇదెక్కడి దౌర్జన్యం!



మేకార్తి దినపత్రిక నవంబర్ 11 ప్రతినిధి
పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను అడ్డుకొని, బలవంతంగా వెనక్కి పంపిస్తున్న పోలీసులు ఎమ్మెల్యే అభ్యర్థి అయితే ఏంటి అంటూ మాగంటి సునీతను అడ్డుకున్న పోలీసులు
పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన మాగంటి సునీత గోపీనాథ్

# డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 77 మందికి జరిమానాలు

మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు,తస్మాత్ జాగ్రత్త

– సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ

మేకార్తి దినపత్రిక నవంబర్ 11 ప్రతినిధి



సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 77 మంది మందు బాబులు పట్టుబడగా వారిని సిరిసిల్ల పట్టణ పోలీసులు మంగళవారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 77 మంది మందు బాబులకు జరిమానాలు విధిస్తు మేజిస్ట్రేట్ జయశ్రీ తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ తెలిపారు 1.03 కి ఒక్కొక్కరికి 6000/- రూపాయలు జరిమానా 2.25 మందికి ఒక్కొక్కరికి 5000/- రూపాయల జరిమాన 3.ఇద్దరికి ఒక్కొక్కరికి 1500/- రూపాయల జరిమన 4.47 మందికి ఒక్కొక్కరికి 1000 రూపాయల జరిమానా సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ, ట్రాఫిక్ ఎస్.ఐ దిలీప్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ...ప్రతి రోజు పట్టణ ప్పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గాయత్రి దాబా సీజ్




మేకార్తి దినపత్రిక నవంబర్ 11
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
వేములవాడ కమన్ ఎక్స్ రోడ్ పక్కన ఉన్న గాయత్రి దాబా లో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా దాబా లో సిట్టింగ్ కూర్చో బెట్టి మద్యం త్రాగపించిన, త్రాగిన వారి పై అసిఫ్ ఎస్సై టూ టౌన్ లో ఫిర్యాదు చేయగా వెంకట్ రెడ్డి కేసు నమోదు చేసి మున్సిపల్ కమీషనర్ కి లేఖ పంపగా కమిషనర్ దాబా ని సీజ్ చేసినారు . ఈ సందర్భంగా ఏసిపి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా దాడులకు పాల్పడడం , చట్ట వ్యతిరేక మైన చర్యలకు పాల్పడితే వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటాము అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఆషిఫ్ , ఎస్ఐ వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సామినేని హత్యకు కారణమైన అంతకులను పట్టుకోవాలి

- డీజీపీకి సీపీఐ (ఎం) రాష్ట్ర నాయకుల వినతి
- రాజకీయ కక్ష్యలతోనే హత్య
- ఘటన జరిగి 12 రోజులైనా కేసును ఛేదించటంలో నిర్లక్ష్యం



మేకార్తి దినపత్రిక నవంబర్ 11
ఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన సీపీఐ (ఎం) రాష్ట్ర నాయకులు సామినేని రామారావు హంతకులను అరెస్ట్ చేయాలని కోరుతూ ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పోతినేని సుదర్శన్ రావు ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెసరకాయల జంగారెడ్డి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) బి. శివధర్ రెడ్డికి హైదరాబాదులో మంగళవారం వినతి పత్రం సమర్పించారు. పార్టీకి చెందిన సామినేని రామారావును అక్టోబర్ 31వ తేదీన పాతర్లపాడు గ్రామంలో ఉదయం 5:30 గంటల సమయంలో అతి కిరాతకంగా హత్య చేశారని.ఈ ఘటన జరిగి ఇప్పటికీ 12 రోజులు అవుతున్నా నిందితులను అరెస్టు చేయటంలో పోలీస్ శాఖ నిర్లక్ష్యం వహిస్తున్నదని ఆరోపించారు. పాతర్లపాడు గ్రామానికి చెందిన బొర్రా ప్రసాద్, కంచుమర్తి రామకృష్ణ, మద్దినేని నాగేశ్వరరావు, కంద్రా పిచ్చయ్య, కొత్తపల్లి వెంకటేశ్వర్లుతో పాటు మరికొందరు గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో ఈ ఘాతుకానికి పాల్పడ్డారని ఫిర్యాదు చేశారు. రాజకీయ కక్షతోనే హత్య రామారావు బతికి ఉంటే సీపీఐ (ఎం)ను ఓడించటం సాధ్యం కాదని భావించి రాజకీయ కక్షలతోనే ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కుట్రపన్ని హత్య చేశారని ఆరోపించారు. హంతకులను నేను స్వయంగా చూశాను.అని వారి పేర్లతో సహా రామారావు భార్య స్వరాజ్యం పోలీసులకు పిటిషన్ ఇచ్చినా ఇప్పటివరకు నిందితులను అరెస్టు చేయక పోవటాన్ని తప్పు పట్టారు. రామారావు నిస్వార్ధ నాయకు డు వారి స్వగ్రామానికి రెండుసార్లు ఆయన ఏకగ్రీవ సర్పంచిగా ఎన్నికయ్యారని తెలిపారు. రామారావు సతీమణి ఒకసారి గ్రామ సర్పంచ్ గా పనిచేసినట్లు పేర్కొన్నారు. గ్రామంలోని పేదలకు తమ సొంత భూమిని ఇండ్ల స్థలాల కోసం పంచిన చరిత్ర రామారావు కుటుంబానికి ఉందని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిగా రామారావు సేవలు అందించారని సీపీఐ (ఎం)లో దాదాపు 50 ఏళ్లుగా కొనసాగుతున్నారని వివరించారు. గత కొంతకా లంగా తన స్వగ్రామం పాతర్లపాడు లో ఉంటూ అభివృద్ధికి పాటుపడుతు న్నట్లు తెలిపారు. ఇది సహించలేని కాంగ్రెస్ నాయకులు ఆయన ఉంటే రాజకీయంగా తమ మనుగడ సాగదని భావించి కుట్ర చేసి హత్య చేశారని ఆరోపించారు. ఈ హత్యకు కారణమైన వారందరినీ అరెస్టు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేస్తూ డీజీపీకి వినతిపత్రం అందజేశారు.

# విద్యార్థులు విద్యతోపాటు సమాజంపై అవగాహన పెంచుకోవాలి

-నేటి విద్యార్థులే రేపటి భావితరాల పౌరులు..
-వ్యాస రచన పోటీల్లో జిల్లా స్థాయి మూడవ స్థానంలో " ప్రజ్ఞ "
-అభినందించిన సీపి విజయ్ కుమార్

మేకార్తి దినపత్రిక నవంబర్ 11
పోలీస్ అమర వీరుల సంస్మరణ వారత్సోవాల్లో భాగంగా వ్యాస రచన "మాదకద్రవ్యాల ముప్పు: నివారణలో పోలీసుల పాత్ర, విద్యార్థులు మాదకద్రవ్యాల నుండి ఎలా దూరంగా ఉండవచ్చు."అనే వ్యాస రచన పోటీలో జిల్లా స్థాయిలో మూడో స్థానంలో గెలుపొందిన ప్రభుత్వ బాలికల పాఠశాల కు చెందిన 10వ తరగతి విద్యార్థిని సౌడు ప్రజ్ఞకు మంగళవారం పోలీస్ వీరుల సంస్మరణ సభలో సిద్దిపేట కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్. ఏం. విజయ్ కుమార్ ఐపీఎస్ చేతుల మీదుగా మూడవ బహుమతి అందుకోవడం జరిగింది. ప్రజల రక్షణలో పోలీసులు పాత్ర అమోఘమని ఆ సందర్భములో ఎంతో మంది పోలీసులు ప్రాణాలు అర్పిస్తున్నారని అమరుల త్యాగం వెలకట్టలేమని తెలిపారు. చదువుకునే సందర్భము లో విద్యార్థులు మాదకద్రవ్యాల వైపు వెళ్లడం వారి భవిష్యత్తు అంధకారం అవుతుందని , ఎట్టి పరిస్థితులలో అటువైపు వెళ్లకుండా విద్యార్థులు ఉండాలని , దానిపైన విద్యార్థుల్లో అవగాహన కల్పించుటకు ఈ వ్యాసరచన పోటీలు ఆన్లైన్ లో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించి అవగాహన కల్పించడం జరిగింది అని తెలియజేశారు. గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. వ్యాసరచన పోటీలో జిల్లాలో దుబ్బాక పోలీస్ స్టేషన్ పరిధిలోని పి . యం. శ్రీ బాలికల ఉన్నత పాఠశాల దుబ్బాక విద్యార్థిని మూడో స్థానం పొందడం చాలా సంతోషంగా ఉందని పాఠశాల



ప్రధానోపాధ్యాయులు పట్నం భూపాల్ విద్యార్థిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థినికి బహుమతి సాధించడంలో సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు ఉమ, రజిత కృషి చేసినందుకు అభినందనలు తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయ బృందం కూడా విద్యార్థినికి అభినందనలు తెలిపారు.

# రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్లు పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- బిసిసిఐ పత్తి కొనుగోలు ధాన్య కొనుగోలు కేంద్రాలను తనిఖీలు చేసిన అదనపు కలెక్టర్

మేకార్తి దినపత్రిక నవంబర్ 11
తల్లాడ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా పత్తి ధాన్య కొనుగోళ్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం తల్లాడ కల్లూరు మండలాల్లో అదనపు కలెక్టర్ పర్యటించి సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలు, ధాన్య కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తల్లాడ మండల కేంద్రంలో సిసిఐ చే ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. పత్తి కొనుగోళ్లను పరిశీలించి ట్యాబ్ ఎంట్రీ పంట నమోదులను తనిఖీ చేశారు. కొనుగోలుకు వచ్చిన పత్తిని తేమ యంత్రం తో తేమ శాతం పరిశీలన పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారులు రైతులకు సహకరించి కొనుగో లు ప్రక్రియ సజావుగా చేపట్టాలన్నారు. తల్లాడ లోని వెంకట పద్మావతి రైస్ మిల్ ను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ధాన్యం దిగుమతి ట్రక్ షీట్ల నమోదుకు పరిశీలించా రు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన



ధాన్యాన్ని వెంట వెంటనే అన్లోడ్ చేసుకోవాలని మిల్లర్ కు సూచించారు. అదనపు కలెక్టర్ తన పర్యటనలో తల్లాడ మండలంలోని నూతనకల్ రంగంబంజర కల్లూరు మండలంలోని లింగాల పుల్లయ్య బంజర గ్రామాల్లో ఏర్పాటుచేసిన ధాన్య కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి, కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రోజుకు ఎంతమేర ధాన్యం కేంద్రాలకు వస్తున్నది ఎంతమేర రవాణా చేస్తున్నది రైతులకు కల్పిస్తున్న వసతుల గురించి ఆరా తీశారు. రైతులతో మాట్లాడి కొనుగోళ్లలో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. తేమ శాతం చూసుకొని కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకొని రావాలని రైతులను కోరారు. అధికారులు రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాబ్ ఎంట్రీ వెంట వెంటనే చేపట్టాలని రైతులకు వారి ధాన్య మొత్తం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదనపు కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్ పౌరసరఫ రాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీలత అధికారులు తదితరులు ఉన్నారు.

# పేదలకు ఆరోగ్య భరోసా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

- 83 మందికి రూ. 29 లక్షల సహాయం

మేకార్తి దినపత్రిక నవంబర్ 11
ఖమ్మం పేద ప్రజల కష్టాలను తీర్చడమే నిజమైన ప్రజాప్రతి నిధి లక్షణమని నమ్ముతూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తు న్నారు. వైద్య సహాయం అవసరమైన లబ్ధిదారుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను వేగవంతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్య క్రమంలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీకి చెందిన లబ్ధిదారులకు ఈ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్య క్రమానికి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి పొంగులేటి కృషితో పాలేరు నియోజకవర్గానికి ప్రతి నెలా దాదాపు రూ. 1 కోటి విలువైన సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరవుతున్నాయని తెలిపారు. ఈ నిధులతో నెలకు 400 మందికి పైగా లబ్ధి పొందుతున్నారని వెల్ల డించారు. తాజా పంపిణీలో 83 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 29 లక్షల విలువ చేసే చెక్కులను అందజేయడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క పొంగులేటి శ్రీనివాస రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని



దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు. సీఎంఆర్ఎఫ్ సహాయం అందుకున్న పేద ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఆర్థిక ఇబ్బందు ల్లో ఉన్న తమకు ప్రభుత్వం అందించిన ఈ సహకారం ఎంతో గొప్పదని కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో ముఖ్యం

-రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**మేకార్తి దినపత్రిక నవంబర్ 11** విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో ముఖ్యమని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. మంగళవారం మండలం పరిధిలోని ఎనగుర్తి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తన సొంత నిధులతో క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఎంతో మంది ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని వారికి మరింత ప్రోత్సాహం అందించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. విద్యాభివృద్ధి తో పాటు క్రీడల పరంగా తన సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు విద్యార్థులు మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో రాణించి గ్రామానికి మండలానికి గుర్తింపు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

# రోహ్తక్‌లో షఫాలీకి ఘన స్వాగతం



మహిళా ప్రపంచ కప్ విజేత షఫాలీ వర్మకు ఆదివారం ఆమె స్వస్థలం రోహ్తక్లో ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రి కృష్ణ బేడి మరియు మాజీ మంత్రి మనీష్ కుమార్ గ్రోవర్ ఆమెను సర్క్యూట్ హౌస్లో సత్కరించారు.ప్రపంచ కప్ విజయం తర్వాత హర్యానాకు ఆమె మొదటిసారి పర్యటన ఇది. జిల్లా పరిపాలన అధికారులు ఆమెను స్వాగతించడానికి రోహద్ టోల్ ప్లాజా వద్దకు వచ్చారు. ఆ తర్వాత, షఫాలీ కాన్వాయ్ను ఊరేగింపుగా రోహ్తక్ నగరానికి తీసుకువచ్చారు.రోహ్తక్లోని గురుగ్రామ్లో క్రికెటర్ షఫాలీ వర్మకు ఘన స్వాగతం లభించింది రోహ్తక్లోని గురుగ్రామ్లో జనాదరణ పొందిన ప్రేక్షకులకు షఫాలీ వర్మ కృతజ్ఞతలు తెలిపారు గాయపడిన ప్రతికా రావన్ స్థానంలో ఎంపికైన షఫాలీ 87 పరుగులు చేసి రెండు వికెట్లు పడగొట్టి దక్షిణాఫ్రికాపై భారతదేశం 52 పరుగుల విజయంలో ప్లేయర్-ఆఫ్-ది-ఫైనల్గా ఎంపికైంది.ఆమెను స్వాగతించడానికి భారీ జనం గుమిగూడి, 'భారత్ మాతా కీ జై' నినాదాలు చేస్తూ, త్రివర్ణ పతాకాన్ని ఊపుతూ. సర్క్యూట్ హౌస్ కు సన్మాన కార్యక్రమానికి వెళ్లే దారిలో షఫాలీ జనసమూహాన్ని చూసి తన కారు సన్ రూఫ్ నుండి తన కృతజ్ఞతలు తెలియజేసింది.హర్యానా ప్రభుత్వం అందించిన సాదర స్వాగతం కోసం ఆమె కృతజ్ఞతలు తెలిపింది. మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ తనను క్రికెట్ ఆడటానికి ప్రేరేపించారని ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ షఫాలీ చెప్పారు.మంత్రి బేడీ మరియు మాజీ మంత్రి గ్రోవర్ సర్క్యూట్ హౌస్ లో తనను సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబం కూడా హాజరయ్యారు.దేశం మరియు రాష్ట్రం గర్వపడేలా చేసినందుకు షఫాలీని ప్రశంసిస్తూ, "షఫాలీకి ధన్యవాదాలు, హర్యానాకు దీపావళి తర్వాత మరో దీపావళి జరుపుకునే అవకాశం లభించింది" అని బేడీ అన్నారు. ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ నవంబర్ 12న చండీగఢ్ లో షఫాలీ మరియు ఆమె కుటుంబ సభ్యులను కలుస్తారని ఆయన అన్నారు.రాష్ట్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రి కృష్ణ బేడి మరియు మాజీ మంత్రి మనీష్ కుమార్ గ్రోవర్ ఆమెను సర్క్యూట్ హౌస్లో సత్కరించారు.ప్రపంచ కప్ విజయం తర్వాత హర్యానాకు ఆమె మొదటిసారి పర్యటన ఇది. జిల్లా పరిపాలన అధికారులు ఆమెను స్వాగతించడానికి రోహద్ టోల్ ప్లాజా వద్దకు వచ్చారు. ఆ తర్వాత, షఫాలీ కాన్వాయ్ను ఊరేగింపుగా రోహ్తక్ నగరానికి తీసుకువచ్చారు. హర్యానా ప్రభుత్వ క్రీడా విధానాన్ని ఆయన ప్రశంసించారు మరియు ఈ విధానం వల్లే హర్యానా అథ్లెట్లు దేశానికి కీర్తిని తెస్తున్నారని అన్నారు.రోహ తక్ చేరుకునే ముందు, షఫాలీకి గురుగ్రామ్ లో గురుగ్రామ్ ఎమ్మెల్యే ముఖేష్ శర్మ మరియు మేయర్ రాజ్ రాణి మల్హోత్రా ఘన స్వాగతం పలికారు. వారు షఫాలీని యువతకు ప్రేరణగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో షఫాలి మాట్లాడుతూ, "ప్రపంచ కప్ గెలవడానికి నా శాయశక్తులా కృషి చేశానుబీ ఈ స్థానానికి చేరుకోవడానికి నేను చాలా కష్టపడాల్సి వచ్చింది.ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ షఫాలీ చెప్పారు.మంత్రి బేడీ మరియు మాజీ మంత్రి గ్రోవర్ సర్క్యూట్ హౌస్ లో తనను సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబం కూడా హాజరయ్యారు.జిల్లా పరిపాలన అధికారులు ఆమెను స్వాగతించడానికి రోహద్ టోల్ ప్లాజా వద్దకు వచ్చారు. ఆ తర్వాత, షఫాలీ కాన్వాయ్ను ఊరేగింపుగా రోహ్తక్ నగరానికి తీసుకువచ్చారు.రోహ్తక్లోని గురుగ్రామ్లో క్రికెటర్ షఫాలీ వర్మకు ఘన స్వాగతం లభించింది రోహ్తక్లోని గురుగ్రామ్లో జనాదరణ పొందిన ప్రేక్షకులకు షఫాలీ వర్మ కృతజ్ఞతలు తెలిపారు గాయపడిన ప్రతికా రావన్ స్థానంలో దేశం మరియు రాష్ట్రం గర్వపడేలా చేసినందుకు షఫాలీని ప్రశంసిస్తూ, "షఫాలీకి ధన్యవాదాలు, హర్యానాకు దీపావళి తర్వాత మరో దీపావళి జరుపుకునే అవకాశం లభించింది" అని బేడీ అన్నారు. ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ నవంబర్ 12న చండీగఢ్ లో షఫాలీ మరియు ఆమె కుటుంబ సభ్యులను కలుస్తారని ఆయన అన్నారు. హర్యానా ప్రభుత్వ క్రీడా విధానాన్ని ఆయన ప్రశంసించారు మరియు ఈ విధానం వల్లే హర్యానా అథ్లెట్లు దేశానికి కీర్తిని తెస్తున్నారని అన్నారు.రోహ తక్ చేరుకునే ముందు, షఫాలీకి గురుగ్రామ్ లో గురుగ్రామ్ ఎమ్మెల్యే ముఖేష్ శర్మ మరియు మేయర్ రాజ్ రాణి మల్హోత్రా ఘన స్వాగతం పలికారు. వారు షఫాలీని యువతకు ప్రేరణగా పేర్కొన్నారు.ఈ కష్టపడకుండా ఎవరూ గొప్ప ఆటగాడిగా ఎదగలేరు. ప్రజల మద్దతు మరియు ప్రేమ నిజంగా అథ్లెట్లకు స్ఫూర్తినిస్తుంది. భవిష్యత్తులో భారతదేశం విజయాన్ని నిర్ధారించడానికి నా వంతు కృషి చేస్తాను" అని అన్నారు.






# ప్రపంచ కప్ చెస్‌లో గుకేశ్ ఔట్




ప్రపంచ చాంపియన్ దొమ్మరాజు గుకేశ్ ప్రపంచ కప్ చెస్లో ముందంజ వేయడంలో విఫలమయ్యాడు. శనివారం జరిగిన మూడో రౌండ్లోనే అతను నిష్క్రమించాడు. జర్మనీకి చెందిన ఫ్రెడరిక్ స్వేన్ 1.5%-%0.5 తేడాతో గుకేశ్ను ఓడించాడు. నల్ల పావులతో తొలి గేమ్ను డ్రా చేసుకొని రెండో గేమ్లో విజయం కోసం బరిలోకి దిగిన గుకేశ్కు నిరాశాజనక ఫలితం ఎదురైంది. స్వేన్ ఒత్తిడిని అధిగమించి 55 ఎత్తుల్లో గెలుపొందాడు. ఇతర భారత ఆటగాళ్లలో అర్జున్ ఇరిగేశి, పెంటేల హరికృష్ణ, ప్రజ్ఞానంద, ప్రణవ్ నాలుగో రౌండ్లోకి అడుగు పెట్టారు. మూడో రౌండ్లో ప్రజ్ఞానంద 42 ఎత్తుల్లో ఆర్మేనియాకు చెందిన రాబర్ట్ హొవ్హనిసన్పై గెలుపొందాడు. షంశుద్దీన్ (ఉజ్బెకిస్తాన్)తో జరిగిన పోరులో తొలి గేమ్ను గెలుచుకున్న అర్జున్ రెండో గేమ్లో ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా గేమ్ను డ్రాగా ముగించి 1.5%-%0.5తో ముందంజ వేశాడు. తర్వాతి పోరులో పీటర్ లెకో (హంగేరీ)తో అర్జున్ తలపడతాడు. డానియెల్ దార్దా (బెల్జియం)తో జరిగిన మూడో రౌండ్లో తొలి గేమ్ను గెలుచన్న హరికృష్ణ తర్వాతి గేమ్ను డ్రా చేసుకొని నాలుగో రౌండ్లోకి అడుగు పెట్టాడు. మరో వైపు ఈ టోర్నీలో అత్యధిక సీడింగ్ ఉన్న విదేశీ ఆటగాడు అనీశ్ గిరి (నెదర్లాండ్స్) కూడా నిష్క్ర మించాడు. రష్యాకు చెందిన అలెగ్జాండర్ డాన్చెన్కో 47 ఎత్తుల్లో అనీశ్ను చిత్తు చేశాడు. తమ మూడో రౌండ్లో తొలి గేమ్లను డ్రాలుగా ముగించిన విదిత్ గుజరాతీ, కార్తీక్ వెంకటరామన్, జీఎం నారాయణన్ ఆదివారం టైబ్రేక్ రౌండ్ ఆడతారు.

# రిటైర్మెంట్ ప్రకటించిన తైజుయింగ్



మహిళల బ్యాడ్మింటన్లో అత్యుత్తమ ప్లేయర్లలో ఒకరిగా గుర్తింపు తెచ్చుకున్న చైనీస్ తైపీ స్టార్ తైజు-యింగ్ (టీటీవై) తన కెరీర్ను ముగించింది. గత ఏడాది కాలంగా వరుస గాయాలతో బాధపడుతున్న ఆమె 31 ఏళ్ల వయసులో ఆటనుంచి రిటైర్ అవుతున్నట్లు ప్రకటించింది.'జీవితంలో అన్నీ ఇచ్చినందుకు బ్యాడ్మింటన్కు కృతజ్ఞతలు. ఒక అద్భుత అధ్యాయం ముగింపునకు వచ్చింది. నా గాయాలే నన్ను ఆటనుంచి తప్పుకునేలా చేశాయి. వరుసగా శస్త్ర చికిత్సలు, రీహాబిలిటేషన్ బాగా ఇబ్బంది పెట్టాయి. భవిష్యత్తు గురించి నిర్ణయించుకోలేదు కానీ ప్రస్తుతానికి జీవితాన్ని పూర్తిగా ఆస్వాదిస్తాను. టీటీవై అందరికీ గుర్తుండిపోవాలని ఆశిస్తున్నా' అని రిటైర్మెంట్ ప్రకటనలో తై జు వెల్లడించింది.

**ఘనమైన రికార్డులు :** తైజు సుదీర్ఘ కెరీర్లో ప్రతిష్టాత్మక విజయాలన్నీ ఉన్నాయి. 2020 టోక్యో ఒలింపిక్స్లో ఆమె రజత పతకాన్ని సొంతం చేసుకుంది. వరల్డ్ చాంపియన్షిప్లో ఆమె ఒక రజతం, ఒక కాంస్యం గెలుచుకుంది. ఆసియా క్రీడల్లో స్వర్ణం, కాంస్యంతో పాటు ఆసియా చాంపియన్షిప్లో 4 స్వర్ణాలు, కాంస్యం ఆమె ఖాతాలో ఉన్నాయి.2009లో ఆసియా జూనియర్ చాంపియన్షిప్లో కాంస్యం గెలుచుకొని తొలిసారి గుర్తింపులోకి వచ్చిన తై జు ఆ తర్వాత సీనియర్ స్థాయిలో వరుస విజయాలతో శిఖరానికి చేరింది. రికార్డు స్థాయిలో నాలుగు సార్లు బీడబ్ల్యూఎఫ్ ఫైనల్స్లో విజేతగా నిలిచిన ఈ తైవాన్ షట్లర్ ఆల్ ఇంగ్లండ్ టోర్నీని 3 సార్లు గెలుచుకుంది.కెరీర్లో 17 బీడబ్ల్యూఎఫ్ టూర్ టైటిల్స్ గెలిచిన ఆమె మరో 12 టోర్నీల్లో రన్నరప్గా నిలిచింది. 22 ఏళ్ల వయసులో తొలి సారి వరల్డ్ నంబర్వన్ ర్యాంక్ను సొంతం చేసుకున్న తై జు ఓవరాల్గా 214 వారాల పాటు అగ్రస్థానాన నిలవడం విశేషం.

# 2028 ఒలింపిక్స్ లక్ష్యంగా ఆకర్షి కశ్యప్

భారత బ్యాడ్మింటన్ పరిధి విస్తరిస్తోంది, మరియు సైనా నెహ్వాల్ మరియు పివి సింధు వంటి క్రీడాకారుల తర్వాత చాలా మంది క్రీడాకారిణులు రంగంలోకి వస్తున్నారు. వారిలో ఆకర్షి కశ్యప్ ఒకరు, మరియు ఆమె 2028లో జరగనున్న లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్కు సిద్ధమవుతోంది.ఆమె - 15 ఆల్ ఇండియా ర్యాంకింగ్ టోర్నమెంట్ను గెలుచుకుంది. ఆమె అండర్-17 మరియు అండర్-19 జాతీయ ఛాంపియన్గా నిలిచింది. ఆమె దక్షిణాసియా క్రీడలలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది, ఇక్కడ భారత మహిళా జట్టు స్వర్ణం గెలుచుకుంది. 2022లో జరిగిన కామన్వెల్త్ క్రీడలలో మిక్స్ టీమ్ ఈవెంట్లో ఆమె రజత పతక విజేత.ఆకర్షికి తదుపరి పెద్ద లక్ష్యం లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్ 2028, అక్కడ ఆమె ర్యాంకింగ్స్ ద్వారా అర్హత సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. తదుపరి ఒలింపిక్స్ వరకు గాయాలు లేకుండా ఉండాలని మరియు ఒలింపిక్స్కు అర్హత సాధించడానికి మహిళల సింగిల్స్ ర్యాంకింగ్స్లో టాప్ 16లో తనను తాను ఉంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నానని ఆమె చెప్పింది.ఫైల్ ఫోటో: ఆకర్షి కశ్యప్ "2028 కోసం నేను చాలా ప్రేరణ పొందాను. టోర్నమెంట్ కోసం గాయాలు లేకుండా ఉండటమే నా మొదటి లక్ష్యం, తద్వారా నేను దీర్ఘకాలం కొనసాగగలను. క్రీడ చాలా శారీరక బలాన్ని కోరుతుంది కాబట్టి, గాయాల ప్రమాదం ఉంది. రెండవది, ర్యాంకింగ్స్లో టాప్ 16లో నన్ను నేను ఉంచుకోవడం ద్వారా ఒలింపిక్స్కు అర్హత సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. అలాగే, ఇటీవలి టోర్నమెంట్లలో నా ఫామ్ను పరిశీలిస్తే, నేను ఒలింపిక్స్కు అర్హత సాధిస్తానని మరియు దేశం కోసం పతకం గెలుస్తానని నమ్ముతున్నాను, "అని ఆమె %జుంఎ% భారత్తో మాట్లాడుతూ అన్నారు.2022లో బర్మింగ్హామ్ కామన్వెల్త్ క్రీడల్లో మిక్స్ టీమ్ ఈవెంట్లో రజత పతకం గెలవడం ఆమె కెరీర్లో ఇప్పటివరకు సాధించిన అతిపెద్ద విజయం. తన పోడియం ముగింపును ప్రతిబింబిస్తూ, లాక్డౌన్ కొంతమందికి హానికరంగా మారినప్పటికీ, అది ఆమెకు ప్రయోజనకరంగా మారిందని ఆకర్షి వెల్లడించారు. ఫైల్ ఫోటో: ఆకర్షి కశ్యప్ "ఇది కీలకమైన సంవత్సరం. నేను 2020లో మంచి ఫామ్లో ఉన్నాను, కానీ లాక్డౌన్ (%జూఎ×ణ%) కారణంగా మా అంతర్జాతీయ టోర్నమెంట్లు జరగలేదు మరియు మేము ఇంటి లోపలే ఉన్నాము. మేము ఒక చిన్న నగరంలో నివసిస్తున్నందున, ఇది మాకు ప్రయోజనం చేకూర్చింది. పెద్ద నగరాలతో పోలిస్తే మా నగరంలో %జూఎ×ణ% కేసులు తక్కువగా ఉన్నాయి మరియు లాక్డౌన్ ఉన్నప్పటికీ నా కళాశాల నాకు బ్యాడ్మింటన్ హాల్ను ప్రాక్టీస్ కోసం అందించింది. కాబట్టి అది నా ప్రాక్టీస్ను ఆపలేదు మరియు నేను పూర్తిగా ఫిట్గా ఉండటం మరియు కష్టపడి పనిచేస్తున్నానని నాకు సానుకూలంగా మారింది, "అని ఆమె జోడించారు.దుర్గ్ జిల్లాలోని భిల్లాయ్ నగరానికి చెందిన ఆమె 8 సంవత్సరాల చిన్న వయసులోనే బ్యాడ్మింటన్ ఆడటం ప్రారంభించింది. సౌకర్యాలు లేకపోయినా, క్రమశిక్షణ మరియు కష్టపడి పనిచేయడం చాలా ముఖ్యమైనదని ఆకర్షి కూడా పేర్కొన్నారు.ఫలితాలను పొందడానికి జీవితంలో స్థిరంగా ప్రయత్నించాలని భారత షట్లర్ యువతకు కూడా చెప్పాడు."స్థిరత్వం కీలకం. మీరు ఏదైనా సాధించాలనుకుంటే, మీరు స్థిరంగా ఉండాలి మరియు మీరు ప్రయత్నిస్తూనే ఉండాలి," అని ఆమె ముగించింది.



# నాకౌట్‌లకు అంతా సిద్ధం!

## క్వార్టర్ ఫైనల్స్‌కు చేరిన నాలుగు జట్లు



హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్ వేదికగా జరుగుతున్న ఎస్ యు టిపిజిఎల్ 2025 రౌండ్ 5 లో నాకౌట్ దశల వైపు చివరి పుష్తో ముగిసింది. ఈ రౌండ్ గోల్ఫ్ ఔత్సాహికులు కోరుకునే ప్రతిదాన్ని అందించింది ం అద్భుతమైన హెూల్-ఇన్-వన్, రెండు గ్రూపులలో తీవ్రమైన పోటీ మరియు ఇప్పుడు క్వార్టర్ ఫైనల్స్కు చేరుకునే టాప్ 4 జట్లు చేరుకున్నాయి.హెూల్-ఇన్-వన్ బ్రిలియన్స్ ఈ సీజన్లో మరపురాని క్షణాల పరంపరకు తోడు, ఏటియుఎం ఛార్జర్స్కు చెందిన వీరభద్ర రాజ్కుమార్ సురేష్ కుమార్ 16వ హెూల్లో హెూల్-ఇన్-వన్ కొట్టాడు, 169 గజాలను కవర్ చేసి, కోర్సు అంతటా బిగ్గరగా చీర్స్ మరియు వేడుకలను ఆకర్షించాడు. ఇది ఎస్ యు టిపిజిఎల్ 2025 సీజన్లో రెండవ హెూల్-ఇన్-వన్ను సూచిస్తుంది.

**రౌండ్ 5 టీమ్ హైలైట్స్ :** గ్రూప్ ఏలో క్వార్టర్ ఫైనల్స్కు చేరుకుంటున్న టాప్ 4 జట్లు: హల్ది ఫెయిర్వేస్ లండన్ రాయల్స్ ఎంవైకె స్ట్రైకర్స్ ఆటమ్ ఛార్జర్స్,టాప్ స్కోరింగ్ టీం (గ్రూప్ ఏ): హల్ది ఫెయిర్వేస్ గా నిలచే అవకాశం ముందుని క్రీడా పండితులు భావన,ఇక గ్రూప్ లో క్వార్టర్ ఫైనల్స్కు చేరుకుంటున్న టాప్ 4 జట్లును పరిశీలిస్తే....
శ్రీనిధియన్ థండర్బోల్ట్స్ వ్యాలీ వారియర్స్ గన్నర్స్ మీనాక్షి మావెరిక్స్
టాప్ స్కోరింగ్ టీం (గ్రూప్ బి): శ్రీనిధియన్ థండర్బోల్ట్స్ వ్యక్తిగత ఫోర్సమ్స్ ప్రదర్శనలు విఁయానికొస్తే... 5వ రౌండ్లో ఒత్తిడిలో అత్యుత్తమ నియంత్రణ మరియు జట్టుకృషిని ప్రదర్శించిన ఆటగాళ్ల నుండి అసాధారణ ప్రదర్శనలు కూడా కనిపించాయి. మొత్తం విజేత మిస్టర్ నరసింహ రాజు జె విజేత మిస్టర్ వెంకట మచ్చవరపు (హైదరాబాద్ స్లేయర్స్) విజేత డాక్టర్ సమీర్ ఎ మహేంద్ర.

# మెస్సీ మాయతో మయామి ప్లేఆఫ్స్ లోకి



యోనెల్ మెస్సీ మరియు టాడియో అల్లెండే చెరో రెండు గోల్స్ సాధించగా, ఇంటర్ మయామి శనివారం నాష్విల్లేను 4-0 తేడాతో ఓడించి కప్ ప్లేఆఫ్స్కి అడుగుపెట్టింది. అర్జెంటీనా ఐకాన్ మెస్సీ, 38, 10వ నిమిషంలో స్కోరింగ్ను ప్రారంభించాడు, 39వ నిమిషంలో మరో గోల్ జోడించాడు మరియు 73వ మరియు 76వ నిమిషంలో స్వదేశీయుడు అల్లెండే గోల్స్ చేయడంలో సహాయం చేశాడు, ఇది మయామి విజయాన్ని నిర్ధారించింది. ఇంటర్ మయామి బెస్ట్-ఆఫ్-త్రీ ఈస్టర్న్ కాన్ఫరెన్స్ మొదటి రౌండ్ సిరీస్ను 2-1తో గెలుచుకుంది, దీనితో సిన్సినాటితో రెండవ రౌండ్ మ్యాచ్ బుక్ చేసుకుంది, ఆ జట్టు మరో సిరీస్-నిర్ణయాత్మక మ్యాచ్లో కొలంబస్ను 2-1తో ఓడించింది. ఎనిమిది సార్లు బ్యాలన్ డి'ఓర్ విజేత మెస్సీ, గత సంవత్సరం అట్లాంటా చేతిలో మరియు 2022లో న్యూయార్క్ సిటీ చేతిలో ఓడిపోయిన తర్వాత మయామి నాలుగు సీజన్లలో మూడవ మొదటి రౌండ్ నిష్క్రమణను నివారించేలా చేసింది.రాత్రి జరిగిన మరో మ్యాచ్లో, 10 మందితో కూడిన మిన్నెసోటా యునైటెడ్, వెస్ట్రన్ కాన్ఫరెన్స్ థ్రిల్లర్లో 3-3తో డ్రాగా ముగిసిన తర్వాత పెనాల్టీ కిక్లపై 7-6తో సియాటిల్ను ఓడించింది, ఆదివారం పోర్ట్లాండ్ మరియు టాప్ సీడ్ శాన్ డియాగో మధ్య జరిగిన విజేతతో జరిగిన రెండవ రౌండ్ మ్యాచ్ను బుక్ చేసుకుంది.ఇంటర్ మయామిలో స్టార్ ఉరుగ్వే స్ట్రైకర్ లూయిస్ సువారెజ్ లేడు, గత వారం నాష్విల్లేలో జరిగిన ఓటమిలో హింసాత్మక ప్రవర్తన కారణంగా ద్వారా ఒక ఆట సస్పెండ్ చేయబడింది. సీజన్ గోల్-స్కోరింగ్ లీడర్ మెస్సీ మయామిని ముందుగానే ముందుకు ఎత్తాడు, దారి మళ్లించిన బంతిని తీసుకొని బాక్స్ పైభాగానికి పరుగెత్తాడు, దిగువ కుడి మూలలోకి ఎడమ పాదం షాట్ కొట్టాడు.హాఫ్ టైంకు ఆరు నిమిషాల ముందు, 19 ఏళ్ల అర్జెంటీనా రూకీ స్ట్రైకర్ మాటియో సిల్వెట్టి ఇచ్చిన పాస్ను బాక్స్ వెలుపల నుండి ఎడమ పాదం షాట్ కొట్టడం ద్వారా మెస్సీ తన మొదటి గోల్ను రెట్టింపు చేశాడు.మెస్సీ నుండి పాయింట్ బ్లాంక్ రేంజ్ ఆఫ్ పాస్ల నుండి అలెండే తన మొదటి గోల్ చేశాడు మరియు జోర్డి ఆల్బా తరువాత మెస్సీ నుండి లాంగ్ పాస్ తీసుకొని హై బాల్ను నెట్లోకి పంపాడు.సిన్సినాటిలో, కెనడియన్ జాకెన్ రస్సెల్-రో 61వ నిమిషంలో కొలంబస్కు 1-0 ఆధిక్యాన్ని అందించాడు, కానీ బ్రెజిలియన్ స్ట్రైకర్ బ్రెన్నర్ సౌజా 67వ మరియు 86వ నిమిషాల్లో ఆతిథ్య జట్టుకు సమాధానం ఇచ్చి సిన్సినాటిని రెండవ రౌండ్ మ్యాచ్లో మయామికి ఆతిథ్యం ఇచ్చాడు.మిన్నెసోటా ముందుకు సాగుతుంది మిన్నెసోటాలో, 10వ రౌండ్ పెనాల్టీల వరకు సిరీస్ నిర్ణయించబడలేదు, సియాటిల్ గోల్ కీపర్ ఆండ్రూ థామస్ షూటౌట్ కోసం చొప్పించబడిన తర్వాత ప్రారంభ రౌండ్లో గాయపడి సేవ్ చేస్తూ గాయపడి క్రాస్బార్ .

# కొత్త సినిమా చూసిన అనుభూతి కలిగింది: నాగార్జున



"శివ' సినిమా మాకు చాలా వ్యక్తిగతం. పదేళ్ల క్రితమే 4కే చేశాం. అయితే అప్పుడు డాల్బీ జరగలేదు. ఏదో లాభం వస్తుందని ఈ సినిమా విడుదల చేయడం లేదు. 'శివ' ఓ మ్యాజిక్. 4కె డాల్బీ అట్మాస్‌లో రీ రిలీజ్ వెర్షన్ చూస్తున్నప్పుడు కొత్త సినిమా చూసిన అనుభూతి కలిగింది. అన్నపూర్ణ స్టూడియోస్ 50ఏళ్ల సందర్భంగా 'శివ' రీ రిలీజ్ కావడం హ్యాపీగా ఉంది" అని అక్కినేని నాగార్జున తెలిపారు. ఆయన హీరోగా రామ్‌గోపాల్ వర్మ దర్శకత్వం వహించిన చిత్రం 'శివ'. అన్నపూర్ణ స్టూడియోస్‌పై అక్కినేని వెంకట్, యార్లగడ్డ సురేంద్ర నిర్మించిన ఈ సినిమా 1989 అక్టోబర్ 5న విడుదలైంది. అన్నపూర్ణ స్టూడియోస్ 50 ఇయర్స్ సందర్భంగా ఈ నెల 14న ఈ సినిమాని రీ రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం నిర్వహించిన ఈ మూవీ స్పెషల్ ప్రీమియర్ షో అనంతరం జరిగిన ప్రెస్‌మీట్‌లో నాగార్జున మాట్లాడుతూ-"శివ'కి ఇంత ఆదరణ, కల్ట్ ఫాలోయింగ్ ఉంటుందని, 36 ఏళ్ల తర్వాత రీ రిలీజ్ కోసం కలుస్తామని నేను కలలో కూడా అనుకోలేదు. ఈ సినిమా కోసం రాము(రామ్‌గోపాల్ వర్మ) అప్పుడు ఎంత ఇష్టపడి చేశాడో రీ రిలీజ్ కోసం కూడా ఆరు నెలల నుంచి అంతే ఇష్టంతో వర్క్ చేశారు. మణిరత్నంగారితో నేను 'గీతాంజలి' సినిమా చేసిన తర్వాత 'శివ' కథతో రాము నా వద్దకు వచ్చారు. ఇద్దరు దర్శకులు కూడా మాస్టర్స్. వారి సెన్సిబిలిటీస్ నాకు ఇష్టం. రెండు సినిమాలు చాలా అద్భుతంగా ఆడాయి. 'శివ' సినిమాకి సీక్వెల్ చేసే అంత కరేజ్, గట్స్ నాగచైతన్య, అఖిల్‌కి ఉన్నాయని అనుకోవడం లేదు (నవ్వుతూ)" అని తెలిపారు. రామ్‌గోపాల్ వర్మ మాట్లాడుతూ- "శివ' రీ రిలీజ్‌లో సౌండ్ క్వాలిటీ బాగుందని చెప్పడం చాలా ఆనందంగా ఉంది. నేను మళ్లీ 'శివ' సినిమా తీస్తే అది కేవలం నాగార్జునతోనే. అయితే ముందుగా నేను బయట ఒక హిట్ సినిమా తీసిన తర్వాతే నాగార్జునని అప్రోచ్ అవుతాను" అని చెప్పారు.

# కామెడీ ఎంటర్‌టైనర్



ప్రముఖ తమిళ హీరో విజయ్ తనయుడు జాసన్ సంజయ్ డైరెక్టర్‌గా పరిచయమవుతున్న సంగతి తెలిసిందే. సందీప్ కిషన్ హీరోగా తెలుగు, తమిళ భాషల్లో రూపొందుతోన్న ఈ సినిమాకి 'సిగ్మా' అనే టైటిల్ ఖరారు చేశారు మేకర్స్. ఫరియా అబ్దుల్లా, రాజు సుందరం, అన్బు థాసన్, యోగ్ జాపీ, సంపత్ రాజ్, కిరణ్ కొండ, మహాలక్ష్మి, సుదర్శనన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. లైకా ప్రొడక్షన్స్‌పై సుభాస్కరన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి 'సిగ్మా' అనే టైటిల్ ఫిక్స్ చేసి, ఫస్ట్ లుక్‌పోస్టర్ విడుదల చేశారు. బంగారం, నోట్ల కట్టల మధ్య కూర్చొని చేతికి బ్యాండేజ్ కడుతున్నట్లు కనిపించారు సందీప్. జాసన్ సంజయ్ మాట్లాడుతూ-"యాక్షన్, అడ్వెంచర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోన్న చిత్రం 'సిగ్మా'. ఈ టైటిల్, కాన్సెప్ట్ 'సిగ్మా' అనే స్వతంత్ర, ధైర్యవంతమైన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తుంది. ట్రెజర్ హంట్, హీస్ట్, కామెడీ అంశాల మేళవింపుతో ఈ సినిమా ప్రేక్షకులకు థ్రిల్లింగ్ అనుభూతిని అందిస్తుంది. ఒక పాట చిత్రీకరణ మిగిలి ఉంది. త్వరలోనే పోస్ట్‌ప్రొడక్షన్ ప్రారంభించి వేసవి ప్రారంభంలో సినిమా విడుదల చేయనున్నాం" అని తెలిపారు. "తొలి సినిమా దర్శకునిగా జేసన్ సంజయ్ 65 రోజుల్లో 95శాతం షూటింగ్ పూర్తి చేయడమంటే అసాధారణ విజయమే" అన్నారు లైకాప్రొడక్షన్స్ సీఈఓ తమిళ్ కుమారన్. ఈ చిత్రానికి సంగీతం: తమన్, కెమెరా: కృష్ణన్ వసంత్.



# ప్రభాస్‌కు థ్యాంక్స్ చెప్పిన ఫౌజీ హీరోయిన్..

రెబల్ స్టార్ ప్రభాస ప్రస్తుతం బిగ్ ప్రాజెక్ట్స్‌లో నటిస్తున్నారు. టాలీవుడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగాతో స్పిరిట్ లాంటి భారీ బడ్జెట్ మూవీలో చేస్తున్నారు. అంతేకాకుండా హను రాఘవపూడితో జతకట్టారు మన బాహుబలి హీరో. వీరిద్దరి కాంబోలో వస్తోన్న మూవీకి ఫౌజీ అనే టైటిల్ ఖరారు చేశారు. ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో హీరోయిన్‌గా ఇమాన్వి కనిపించనుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లోనే జరుగుతోంది.తాజాగా ఫౌజీ హీరోయిన్ ఇమాన్వి చేసిన పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. ప్రభాస్ తమ కోసం ఇంటి నుంచి రుచికరమైన భోజనం తెప్పించారని ఇన్‌స్టాలో పోస్ట్ చేసింది. మీ ఇంటి భోజనం తిని కడుపుతో పాటు గుండె కూడా ప్రేమతో నిండిపోయిందని క్యాప్షన్ రాసుకొచ్చింది. థ్యాంక్ యూ ప్రభాస్ గారు అంటూ ఇమాన్వి తన ఆనందాన్ని వ్యక్తం చేసింది. అంతేకాకుండా ప్రభాస్ చేయించిన వెరైటీ వంటకాలను వీడియోను రూపంలో పోస్ట్ చేసింది. కాగా.. ప్రభాస్ గతంలో కూడా తన సినిమాల షూటింగ్ సమయంలో స్వయంగా తానే భోజనాలు తయారు చేయించారు. తన మూవీ షూటింగ్‌లో పాల్గొన్న అందరికీ కూడా కడుపునిండా భోజనం పెట్టి తన గొప్ప మనసును చాటుకుంటూనే ఉన్నారు. ప్రభాస్ - హను రాఘవపూడి కాంబోలో పీరియాడికల్ డ్రామా 'ఫౌజీని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద, రాహుల్ రవీంద్రన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీకి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందించనున్నారు. ఈ మూవీ వచ్చే ఏడాది ఆగస్టులో విడుదల కానుంది.

# ఓటీటీకి విక్రమ్ తనయుడి బైసన్..

కోలీవుడ్ స్టార్ విక్రమ్ తనయుడు ధ్రువ్ హీరోగా నటించిన చిత్రం బైసన్. ఇటీవలే దీపావళి సందర్భంగా థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఫర్వాలేదనిపించింది. ఈ మూవీని కబడ్డీ బ్యాక్ డ్రాప్‌లో మారి సెల్వరాజ్ దర్శకత్వంలో తెరకెక్కించారు. ఈ సినిమాను ఓ వారం రోజుల గ్యాప్ తర్వాత అక్టోబర్ 24న తెలుగులోనూ విడుదల చేశారు. ఇక్కడ కూడా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది.దీంతో ఈ మూవీ ఓటీటీ రిలీజ్ డేట్ కోసం ధ్రువ్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించి ఓటీటీ రిలీజ్‌పై సోషల్ మీడియాలో వైరలవుతోంది. ఈ చిత్రం నవంబర్ 21 నుంచి డిజిటల్‌గా అందుబాటులోకి రానుందని టాక్ వినిపిస్తోంది. దీంతో ఈ నెలలోనే నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కావొచ్చని తెలుస్తోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. కాగా.. ఈ చిత్రంలో హీరో అక్కగా రజిషా విజయన్, ఆయన తండ్రిగా పశుపతి, హీరోయిన్‌గా అనుపమ పరమేశ్వరన్ నటించారు. వీరితో పాటు దర్శకుడు అమీర్, లాల్ ముఖ్యపాత్రలు పోషించారు. నివాస్ కే.ప్రసన్న సంగీతాన్ని అందించారు. ఈ చిత్రాన్ని దర్శకుడు పా.రంజిత్‌కు చెందిన నీలం ప్రొడక్షన్స్, అప్లాజ్ ఎంటర్‌టెయిన్‌మెంట్, శాంతి సినిమా సంస్థలు కలిసి నిర్మించాయి. ఒక కుగ్రామానికి చెందిన పేద కుర్రాడు అత్యున్నత పురస్కారం అర్జున్ అవార్డును గెలుచుకునే స్థాయికి ఎలా ఎదిగాడు అనే ఇతివృత్తంతో తెరకెక్కిన చిత్రమే బైసన్.



# భర్త మహాశయులకు రామసత్యనారాయణ విజ్ఞప్తి

అగ్ర హీరో రవితేజ కథానాయకుడిగా కిశోర్ తిరుమల దర్శకత్వంలో సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' అనే పేరును ఖరారు చేశారు. సోమవారం గ్లింప్స్ ని విడుదల చేశారు. ఈ అనౌన్స్‌మెంట్ గురించి రవితేజ పాత్ర మాట్లాడుతూ 'నా జీవితంలో ఇద్దరు ఆడాళ్లు నన్ను రెండు ప్రశ్నలడిగారు. సమాధానం కోసం చాలా ఆలోచించాను. గూగుల్, ఏఐ అన్నిటినీ అడిగాను. మేబీ.. వాటికి పెళ్లి కాకపోవడం వల్ల నన్నింకా కన్‌ఫ్యూజ్ చేశాయి. అనుభవం ఉన్న మగాళ్లని ముఖ్యంగా మొగుళ్లని అడిగాను. ఆశ్చర్యపోయారే తప్ప ఆన్సర్ మాత్రం ఇవ్వలేకపోయారు. అలాంటి ప్రశ్న మిమ్మల్ని ఏ ఆడాళ్లూ అడక్కూడదని, పళ్లైన వాళ్లకి నాలాంటి పరిస్థితి ఎదురవ్వకూడదని కోరుకుంటూ మీ రామసత్యనారాయణ చెప్పేదేంటంటే.. 'భర్త మహాశయులకు విజ్ఞప్తి..' అంటూ తన పాత్రతో పాటు టైటిల్‌ను కూడా పరిచయం చేశారు రవితేజ. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా విడుదల కానున్నది. ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో.



# ఆసుపత్రిలో చేరిన బాలీవుడ్ నటుడు ధర్మేంద్ర..



బాలీవుడ్ సీనియర్ నటుడు ధర్మేంద్ర (89) అస్వస్థతకు గురయ్యారు. దాంతో ఆయనను ముంబయిలోని బ్రీచ్ కాండీ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఇటీవల ఆయన వయసు సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. ఆయన గత కొద్దికాలంగా సమస్యలతో ఇబ్బందులుపడుతున్నారు. గత పది రోజుల కిందట ఆయసు ఆసుపత్రిలో చేరారు. ఆ సమయంలో ఆయన బృందం హెల్త్ అప్‌డేట్ అందించింది. సాధారణ చెకప్‌లో భాగంగా.. ఆసుపత్రిలో చేర్పించారని.. భయపడాల్సి అవసరం లేదన్నారు. కొద్దిరోజుల కిందట ఆసుపత్రి వద్ద ఫొటో జర్నలిస్టులు ధర్మేంద్ర ఆరోగ్యం గురించి హేమామాలిని ప్రశ్నించిన సమయంలో.. ఆయన బాగానే ఉన్నారంటూ సైగలు చేశారు. ధర్మేంద్ర వయసు 89 కావడంతో ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గతకొద్దిరోజుల కిందట వయసు సంబంధిత సమస్యల కారణంగా చికిత్స కోసం అమెరికా వెళ్లారు. తాజాగా మళ్లీ ఆసుపత్రికి వెళ్లడంతో అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు. ధర్మేంద్ర తన కెరీర్ మొత్తంలో అనేక యాక్షన్ చిత్రాల్లో నటించారు. ఆయనను హిందీ సినిమా హీ-మ్యాన్‌గా పిలుస్తుంటారు. ఆయన 'చుప్కే చుప్కే (1975), 'ప్రతిజ్ఞ (1975) నుంచి యమ్లా పగ్లా దీవానా (2011) వరకు పలు హాస్య చిత్రాల్లోనూ నటించారు. ధర్మేంద్ర 1980-90లలో క్యారెక్టర్ పాత్రల్లో కనిపించారు. దశాబ్దకాలం పాటు ఆయన వెండితెరపై అనేక చిత్రాల్లో మెరిశారు.



# సంచారి సంచారి ..

విఖ్యాత దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి ప్రేక్షకులకు వరుసపెట్టి స్వీట్ షాక్‌లు ఇచ్చేస్తున్నారు. మహేశ్‌బాబుతో తాను చేస్తున్న పాన్ వరల్డ్ మూవీ '%హూవీదీ% 29' విషయంలో ఎలాంటి అప్‌డేట్లూ ఇవ్వడం లేదంటూ ఇన్నాళ్లూ అసహనం వ్యక్తం చేసిన అభిమానులపై అప్‌డేట్ల వర్షం కురిపించేస్తున్నారాయన. ఈ నవంబర్‌లో సర్‌ప్రైజులుంటాయని రాజమౌళి ముందే చెప్పారు. చెప్పినట్టే నవంబర్ ప్రారంభమైందో లేదో.. 'గ్లోబ్ ట్రాటర్' వేడుకను ఈ నెల 15న హైదరాబాద్ ఆర్‌ఎఫ్‌సీలో అట్టహాసంగా చేస్తున్నట్టు ప్రకటించేశారు. అభిమానులు ఎదురు చూస్తున్న అప్‌డేట్లన్నీ ఆ వేడుకలోనే ఇచ్చేస్తామంటూ అందర్నీ ఊరించేశారు కూడా. ఈ నేపథ్యంలో సోమవారం అందరినీ ఆశ్చర్యపరుస్తూ.. అసలు ఏమాత్రం అనౌన్స్‌మెంట్ లేకుండా ఈ సినిమాలోని పాటను విడుదల చేశారు రాజమౌళి. 'కాలాన్నీ శాసిస్తూ ప్రతిరోజూ పరుగేలే.. వేగాన్నే శ్వాసిస్తూ పెనుగాలై తిరిగేలే.. ఖండాలే దాటేస్తూ.. ఖగరాజై వాలే.. రారా.. రారా.. ధీరా.. ధృవతారా.. రారా.. స్వైరా.. సంచారా..' అంటూ ఓ సాహస యాత్రికుడిని కీర్తిస్తూ ఈ పాట సాగింది. చైతన్యప్రసాద్ రాసిన ఈ పాటను శృతిహాసన్ తనదైన గంభీరమైన స్వరంతో ఆలపించారు. ఎం.ఎం.కీరవాణి స్వరకర్త. 'సంచారి సంచారి నినదించే రణభేరి.. సంహారీ సంహారీ.. మృత్యువుపై తన స్వారీ..' లాంటి పదాలు ఈ పాటలో గూజుబంప్స్ తెప్పిస్తున్నాయి. ఏదిఏమైనా తొలిపాటతోనే సంచలనానికి తెరతీశారు రాజమౌళి.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com